


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నాడు సైంధవ పాత్ర..!

- నేడు తన ఘనతేనని చెప్పుకునేందుకు తహతహ
- ఊసరవెల్లులూ చిన్నబోయేలా భోగాపురంపై జగన్ సిగ్గులేని మాటలు

5

# విమాన వైభోగం!



- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అద్భుత ఘట్టం
- సురక్షితంగా దిగిన తొలి టెస్ట్ ఫ్లైట్
- కల నిజమయిందంటూ పులకించిన ఉత్తరాంధ్ర
- భవిష్యత్తును మార్చే వెలుగురేఖ అంటూ సంబరాలు
- 96 శాతం పనులు పూర్తి
- జూన్ నుంచి ప్రజలకు అందుబాటులోకి


2




## మారనున్న ఉత్తరాంధ్ర దశ, దిశ

**- సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన తొలి విమానం ల్యాండింగ్ విజయవంతం అయిన శుభ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు సీఎం చంద్రబాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 2014 – 2019 మధ్య కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన ఈ



విమానాశ్రయ నిర్మాణం ఈ ఏడాది జూన్ నాటికి మిగిలిన 4 శాతం పనులు కూడా పూర్తి చేసుకుని ప్రజల సేవలకు సిద్ధమవుతోందని చెప్పారు. ఈ ఏడాది జూన్ నుంచి ఈ ఎయిర్ పోర్ట్ ద్వారా వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయన్నారు. 18 నెలల కాలంలో విమానాశ్రయ పనులు వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి రావడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నాను. భోగాపురం ఎయిర్ పోర్టు ఆ ప్రాంత కనెక్టివిటీ పెంచి అభివృద్ధికి దోహద పడుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, నేషనల్ హైవేలు, ఐటీ సహా వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతోంది. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి సంకల్పంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ....ఈ శుభ సందర్భాన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తికానుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెక్కలు

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో వ్యాలిడేషన్ విమానం ల్యాండింగ్ కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ద్వారాలు తెరుచుకున్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇది ఒక మైలురాయి అని ఆయన అభివర్ణించారు.



భోగాపురానికి వాలిడేషన్ ఫ్లైట్ రాకతో ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు వచ్చినట్లయింది. ఆ ప్రాంత అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుంది. కనెక్టివిటీ పెరుగుదల సహా ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన పునాది. ఈ ప్రాజెక్టుకు దూరదృష్టితో మార్గనిర్దేశం చేసిన ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు. ఈ ఏడాది జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం కానుంది. 2014–19 మధ్య ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిందని గుర్తు చేశారు. 2026 జూన్ నుంచి ఈ ఎయిర్‌పోర్ట్‌లో కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభమవుతాయని తెలిపారు. దాంతో ఉత్తరాంధ్ర ప్రగతి పథంలో కొంత పుంతలు తొక్కుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేష్ ఆదివారం స్పందించారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్, భోగాపురం ఎయిర్ పోర్ట్ పదాలను హ్యాష్ ట్యాగ్‌తో మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

## సాయిబాబా కుటుంబానికి సీఎం చంద్రబాబు పరామర్శ

**- పార్టీ అండగా ఉంటుందని భరోసా**

హైదరాబాద్ (చైతన్యరథం): ఇటీవల మరణించిన తెలంగాణ టీడీపీ సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా ఇంటికి ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...విమానాశ్రయం నుంచి నేరుగా సాయిబాబా నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సాయిబాబాతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.





*రాయలసీమ విధ్వంసక వైసీపీ ద్రోహులు హటాత్తుగా మళ్లీ ఇప్పుడు నిద్రలేచి సీమ ప్రయోజనాల గురించి మాట్లాడుతుంటే జనం నవ్వుకుంటున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పక్కరాష్ట్ర నాయకులు చేసే వ్యాఖ్యలను అడ్డం పెట్టుకుని రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నిరంతరం తపన పడుతున్న సీఎం చంద్రబాబు చిత్తశుద్ధిని శంకించేలా అసత్య, అభూత కల్పనలకు మారుపేరైన సాక్షి మీడియా ద్వారా దుర్మార్గంగా విషం చిమ్ముతున్నారు.*

### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్...

## వాస్తవాలేమిటి?

- రాయలసీమ లిఫ్ట్ విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్లను ఆ రాష్ట్ర రాజకీయ పరిణామంగానే చూస్తున్న ఏపీ ప్రభుత్వం.
- తెలంగాణ రాజకీయాల్లో భాగంగా రేవంత్ చేసిన కామెంట్లను ప్రస్తావిస్తూ కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై అర్థం లేని ఆరోపణలు చేస్తున్న వైసీపీ.
- ఎటువంటి అనుమతులు లేకుండా జగన్ హయాంలో రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారంటోన్న ఏపీ ఇరిగేషన్ శాఖ.
- 2020లోనే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును నిలిపేయాలని ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చాయని ఏపీ ప్రభుత్వం వెల్లడి.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ప్రాజెక్టు పనులను అప్పటి వైసీపీ ప్రభుత్వమే నిలిపివేసిందని స్పష్టీకరణ.
- జగన్ అనాలోచిత చర్యల వల్లే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఆగిపోయిందంటున్న ఇరిగేషన్ వర్గాలు.

- మిగతా 3 లో..

## రాయలసీమకు నిజంగా ద్రోహం చేసింది జగనే

- వివరాలు 3 లో..

## రాయలసీమ ‘లిఫ్ట్’ జగన్ వల్లే ఆగింది

- ఎన్జీటీ ఆదేశాలతో 2020లోనే ఆగిన పనులు
- తప్పులు దాచి, నీలి మీడియాలో కూటమి ప్రభుత్వంపై విషపు రాతలు
- రాయలసీమకు అసలు ద్రోహి జగన్
- సీమకు సాగు, తాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదే
- ఏపీ నీటి హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం

- వివరాలు 4 లో..

## రాయలసీమ ఎత్తిపోతల పాపం జగన్‌దే

- ఎన్‌జీటీ స్టే ఆర్డర్ తెచ్చింది కూడా వారే
- సీమకు మరణశాసనం రాసింది వైసీపీ కాదా?
- వారి ఐదేళ్ల పాలనలో రూ.2000 కోట్లే కేటాయించారు
- తెలంగాణ నేతలతో కలిసి రాజకీయ లబ్ధికి యత్నం
- నీళ్లు కావాలా..గొడవలు కావాలా అంటే.. నీళ్లే అంటాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

- వివరాలు 5లో..



# విమాన వైభోగం!

- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అద్భుత ఘట్టం
- సురక్షితంగా దిగిన తొలి టెస్ట్ ఫ్లైట్
- కల నిజమయిందంటూ పులకించిన ఉత్తరాంధ్ర
- భవిష్యత్తును మార్చే వెలుగురేఖ అంటూ సంబరాలు
- 96 శాతం పనులు పూర్తి
- జూన్ నుంచి ప్రజలకు అందుబాటులోకి




భోగాపురం (చైతన్యరథం): ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారమైంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అయింది. ఆకాశం నుంచి లోహ విహంగం దిగుతుంటే ఉత్తరాంధ్ర మొత్తం పులకరించిపోయింది. అది మామూలు విమానం కాదు.. మన ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తును, మన తలరాతను మార్చే వెలుగు రేఖ అంటూ సంబరపడింది. ఆదివారం ఉదయం10:15 గంటలకు వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్‌గా ఎయిర్ ఇండియా విమానం ఢిల్లీ నుంచి వచ్చి భోగాపురం విమానాశ్రయంలో దిగింది. నూతనంగా నిర్మించిన రన్‌వేపై విమానం సురక్షతంగా ల్యాండ్ అయిన తరుణంలో అక్కడ హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే వాటర్ సెల్యూట్ తో ఘనస్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో అధికారుల పర్యవేక్షణలో ట్రయల్ ల్యాండింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ చారిత్రక వేడుకను వీక్షంచేందుకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రముఖ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేగంగా పనులు పూర్తి చేసి, గడువు కంటే ముందే వ్యాలిడేషన్ ఫ్లైట్ నిర్వహించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.

ఈ విమానంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ చైర్మన్, తదితరులు ఉన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. 96 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినట్లు నిర్మాణ బాధ్యతలు చూస్తున్న జీఎంఆర్ సంస్థ తెలిపింది. జూన్ 26న ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు.

## సీఎం చంద్రబాబు దూరదృష్టికి ప్రతిరూపం

## - కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విమానం ల్యాండ్ అయిన సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం భోగాపురంలో ల్యాండ్ అవుతున్నాం అని విమానంలో ప్రకటన విన్న వెంటనే మనసు ఉప్పొంగిపోయిందన్నారు. ఎంతో ఉద్విగ్నభరితమైన క్షణాలను అనుభవించానని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టికి ప్రతి రూపం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయమని వ్యాఖ్యానించారు. మరో నాలుగైదు నెలల్లో విమానాశ్రయం ప్రారంభించేందుకు సంకల్పం తీసుకున్నాం. విమానాశ్రయానికి సంబంధించి కీలక అంశాలన్నీ పూర్తయ్యాయి. టెస్ట్ ఫ్లైట్ ల్యాండ్ అయిందంటే ప్రాజెక్టు చివరి దశ సహా అన్నీ పూర్తిచేసినట్లు సంకేతం. ఈ ప్రాజెక్టుతో వివిధ జిల్లాల ప్రజలు అనుసంధానం అవుతారు. గతంలో ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు మొదలు పెట్టడమే కానీ ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి ఉండేడి. విమర్శలకు సమాధానంగా విమానాశ్రయాన్ని నిర్ణీత గడువుకు ముందే నిర్మించాం. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు కేంద్ర బడ్జెట్లోనూ నిధుల కేటాయింపు చేపట్టారు.

మన ప్రాంత అభివృద్ధికి కేంద్ర సహకారం తీసుకుంటున్నాం. 96 శాతం విమానాశ్రయ పనులు పూర్తయ్యాయి. విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ధన్యవాదాలు తెలుపుతున్నా. ఎయిర్పోర్టు అంటే 2 వేల ఎకరాల్లోని ఇన్ఫ్రాస్ట్రక్చర్ మాత్రమే కాదు. విశాఖ ఎకనామిక్ రీజియన్ బలపడడానికి అవకాశం లభిస్తుంది. 18 నెలల్లోనే ఉత్తరాంధ్రలో బ్రహ్మాండమైన ప్రగతి సాధించాం. జీఎంఆర్, మాన్సాస్ ఏరోస్పేస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ఈ అంతర్జాతీయ విమానాశ్రయంలో గేమ్ ఛేంజర్ కాబోతున్నాయని వివరించారు. ఏరోస్పేస్ ఎడ్యుసిటీతో అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నాటికి జాతికి అంకితం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## జగన్ హయాంలో సాగని పనులు

భోగాపురం విమానాశ్రయ నిర్మాణం తమ ప్రభుత్వ ఘనతేనంటూ వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌ను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తప్పుబట్టారు. వైసీపీ హయాంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు ముందుకు సాగలేదన్నారు. వైసీపీ హయాంలో 25 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని నిరంతరం పర్యవేక్షించటంతో భోగాపురం పనులు 96 శాతం పూర్తయి టెస్ట్ రన్‌కు సిద్ధమయిందని స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో..

భోగాపురం ఎయిర్‌పోర్ట్ అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం జరుపుకుంటోంది. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో ఈ విమానాశ్రయం రూపొందించబడింది. పూర్తి స్థాయిలో ప్రారంభమైతే రోజుకు సుమారు 300 విమానాలు ల్యాండింగ్, టేక్‌ఆఫ్ చేయగల సామర్థ్యం కలిగి ఉంటుంది. రెండు వైపుల నుంచీ ల్యాండింగ్, టేక్‌ఆఫ్ సదుపాయం ఉండటం దీని ప్రత్యేకత. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరగడంతో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎయిర్‌పోర్ట్‌ను తీర్చిదిద్దుతున్నారు.





# రాయలసీమకు నిజంగా ద్రోహం చేసింది జగనే

- రాయలసీమ రైతాంగానికి ఐదేళ్ల పాలనలో తీరిన ద్రోహం చేశాడు కాబట్టే రాయలసీమలో వైసీపీ పార్టీ నామరూపాలు లేకుండా పోయింది.
- ఐదేళ్లు అధికారంలో ఉండి అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను కాదని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో జగన్‌రెడ్డి దొంగనాటకాలు ఆడారు.
- విభజన చట్టం ప్రకారం కొత్త ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు లేకపోయినా... కేంద్రం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వదని తెలిసినా జగన్ రెడ్డి కేవలం తన రాజకీయ పబ్బం కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తెరపైకి తెచ్చాడు.
- వేల కోట్ల కాంట్రాక్టులు తన అనుయాయులకు అప్పనంగా ఇప్పించుకొని దోపిడీ చేసేందుకే జగన్ రాయలసీమ లిఫ్ట్‌ను తీసుకొచ్చాడు.
- 2020 అక్టోబర్ 29న రాయలసీమ లిఫ్ట్‌కు అనుమతులు లేవని, పనులు నిలిపివేయాలని ఎన్జీటీ చైన్నై ధర్మాసనం ఆదేశించింది.
- పాత ప్రాజెక్టుల ఆయకట్టుకు నీళ్లందించడానికే సీమ ఎత్తిపోతల అని జగన్‌రెడ్డి పేర్కొన్నారు.
- తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, ఎస్సార్బీసీలకు ప్రస్తుతం నీటి సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు ఏపీ 533 టీఎంసీల నీటిని వినియోగించుకుందని తెలంగాణ ప్రభుత్వమే పేర్కొంది.
- రాయలసీమ లిఫ్ట్ ఎత్తిపోతల ద్వారా కొత్తగా నీటిని నిల్వ చేసే రిజర్వాయర్లను నిర్మించడం లేదని... కొత్తగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదని జగనే చెప్పాడు.
- కేవలం తన సొంత కాంట్రాక్టర్లకు పనులు అప్పగించుకొని దండుకోవడానికి తప్పితే రాయలసీమ రైతాంగానికి ఉపయోగించుకునేలా రాయలసీమ లిఫ్ట్‌ను జగన్ తెరపైకి తేలేదు.

**ఐదేళ్లల్లో 102 సాగునీటి ప్రాజెక్టులను క్లోజ్ చేసిన జగన్ రెడ్డి:**

- కృష్ణా జలాల్లో మిగులు జలాలు కోరబోమని కృష్ణా బోర్డుకు వైఎస్ఆర్ లేఖ రాసి... అప్పర్ భద్ర నిర్మిస్తున్నా మౌనంగా ఉండి తండ్రీకొడుకులు రాయలసీమకు తీరని ద్రోహం చేశారు.
- రాయలసీమ జిల్లాల్లోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనుల్ని ప్రీ క్లోజర్ చేస్తూ, అయిదేళ్లపాటు వాటికి టెండర్లే పిలవకూడదంటూ జీవో జారీ చేసిన వ్యక్తి జగన్.
- ఐదేళ్లలో 102 సాగునీటి ప్రాజెక్టులను క్లోజ్ చేసిన జగన్‌రెడ్డి
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25, కర్నూలులో 9, కడపలో 14, అనంతపురంలో 38 ప్రాజెక్టులతో పాటు, మరో 16 చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల్ని ప్రీక్లోజర్ చేసిన జగన్ నిజమైన రాయలసీమ ద్రోహి
- వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 198 ప్రాజెక్టుల్ని ప్రీక్లోజర్ చేస్తే.. వాటిలో 102 రాయలసీమలోనే ఉన్నాయి. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దు చేసి రాయలసీమ రైతులకు ద్రోహం చేశాడు.
- 2014-19 మధ్య రాయలసీమలోని ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే, వైసీ ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.2,011 కోట్లే.
- మేం పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టినప్పుడు వైసీపీ నాయకులు ఎగతాళి చేశారు. దాన్ని పూర్తి చేసి, కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లిచ్చి, శ్రీశైలంలో 120 టీఎంసీల జలాలు ఆదా చేసి, రాయలసీమకు అందజేశాం.
- తెలుగుగంగ ప్రాజెక్టుకు టీడీపీ: రూ.504 కోట్లు ఖర్చు చేస్తే.. వైసీపీ: రూ.383 కోట్లు ఖర్చు చేసింది.
- హంద్రీనీవాకు టీడీపీ: రూ.4.182 కోట్లు ఖర్చు చేస్తే... వైసీపీ: రూ.515 కోట్లు ఖర్చు చేసింది.
- వేదవతికి టీడీపీ: రూ.1.942 కోట్లతో పనులకు టెండర్లు పిలిచింది. వైసీపీ: అప్పటి వరకు చేసిన పనులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.
- మడకశిర బ్రాంచ్ కెనాల్ కు టీడీపీ: రూ.806 కోట్లు ఖర్చు చేస్తే....వైసీపీ: ఒక్క రూపాయూ ఖర్చు పెట్టలేదు.
- గాలేరు-నగరికి టీడీపి: రూ.1.546 కోట్లు ఖర్చు చేస్తే....వైసీపీ: రూ.443.43 కోట్లు ఖర్చు చేసింది.
- ఎస్సార్బీసికి టీడీపీ: రూ.282 కోట్లు ఖర్చు చేస్తే... వైసీపీ: రూ.44 కోట్లు ఖర్చు పెట్టింది.
- అన్నమయ్య ప్రాజెక్టు ఇసుక మాఫియా వల్ల కొట్టుకుపోయి 42 మంది చనిపోయారు. ఆ పాపం జగన్ రెడ్డిది కదా?.
- రాయలసీమ ప్రాజెక్టుకులు కొట్టుకుపోయినా పట్టించుకోని వాడు రాయలసీమ బాగు కోసం కృషి చేశాడంటే ఎవరైనా నమ్ముతారా?


సీమకు బ్రేక్

పర్యావరణ అనుమతులు తప్పనిసరి: ఎన్‌జీటీ

ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించాలి
అది ఆమోదం పొందేదాకా..
ఎత్తిపోతలపై ముందుకెళ్లవద్దు
పర్యావరణ ప్రభావం లేదనడం
ఆమోదయోగ్యం కాదు
అధ్యయనం జరగనిదే
నిర్ణయానికి రాలేం
జాతీయ హరిత ట్రైబ్యునల్ తీర్పు

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్

న్యూఢిల్లీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ అనుమతులు పొందకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుపై ముందుకెళ్లవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) స్పష్టం చేసింది. ముందస్తు అనుమతులు లేకుండా పనులు మొదలుపెట్టడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు లేవంటూ తెలంగాణలోని నారాయణపేట జిల్లాకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయ సభ్యుడు జస్టిస్ కె.రామకృష్ణన్, నిపుణుడు సైబల్ దాస్ గుప్తాతో కూడిన ట్రైబ్యునల్ ద్విసభ్య ధర్మాసనం గురువారం తుది తీర్పు వెలువరించింది. కృష్ణా బోర్డుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సమర్పించి, ఆమోదించేంత వరకు ఈ ప్రాజెక్టుపై ముందుకెళ్లవద్దని రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర జలశక్తి శాఖ సూచించిన నేపథ్యంలో.. కృష్ణా బోర్డు నుంచి ముందస్తు అనుమతులు అవసరమా? లేదా? అన్న అంశంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రం ఆదేశాలకు రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భావిస్తున్నామని తెలిపింది. ఇది కొత్త ప్రాజెక్టు కాదని, ఇది రాయలసీమ ప్రాంతానికి తాగునీరు అందించడానికి

మిగతా 11వ పేజీలో...

ఆంధ్రజ్యోతి Fri, 30 October 2020 https://epaper.andhrajyothy.com/c/56003807

- 2020 జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును ఎన్టీజీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వెంటనే నిలుపుదల చేయాలంటూ ఆదేశించింది.
- 2025 మార్చిలో తుది తీర్పును వెల్లడించింది.
- జగన్ రెడ్డి తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు.

- రాయలసీమకు ఈ ఏడాదిలోనే 533 టీఎంసీల నీటిని తరలించిన విషయం గుర్తుంచుకోవాలి.

**రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.6.613 కోట్లు ఖర్చు:**

- రాయలసీమ రైతాంగానికి మేలు జరిగే విధంగా డ్రిప్ ఇరిగేషన్ ను మళ్లీ ప్రారంభించాం. దేశంలోనే రాయలసీమ జిల్లాలు అగ్రభాగాన నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది.
- రూ.3.870 కోట్లు ఖర్చు చేసి 100 రోజుల్లోనే హంద్రీనీవా నీటిని 738 కి.మీ దూరంలో ఉన్న కుప్పానికి తరలించాం. రాయలసీమలోని ప్రతి జిల్లాలాలో కృష్ణా నీరు పారేలా చేశాం. రికార్ట్ స్థాయిలో రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, రిజర్వాయర్లు జలకళతో కళకళ లాడుతున్నాయి.
- జగన్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశాడు. కూటమి ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.205 కోట్లు కేటాయించింది.
- రాయలసీమలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు రూ.6.613 కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- అనంతపురంకి కియా తెచ్చి రాయలసీమలో అక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించింది చంద్రబాబు.
- రాయలసీమలను హర్టీ కల్చర్ హబ్, డ్రోన్ హబ్‌గా. సోలార్ హబ్ గా తీర్చి దిద్దేందుకు శ్రమిస్తున్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక వాడల్లో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.
- చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వల్ల ఇప్పటికే రాయలసీమకు రూ.3 లక్షలకుపైగా కోట్ల పెట్టుబడులు 1.72 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి.
- జనం దృష్టిని మళ్లించేందుకు రాయలసీమ లిఫ్ట్ పేరుతో జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. రాయలసీమ ద్రోహివి కాబట్టే నీకు 11 సీట్లు ఇచ్చారన్నది గుర్తుపెట్టుకుంటే మంచిది. సీమలో సిరి సంపదలు పండించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.

**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై కేంద్రం స్పందన:**

| | |
|---|---|
| ఆగస్టు 7-9 2020 | అనుమతి లేకుండా నది ప్రాజెక్ట్‌లు చేపట్టొద్దని కేంద్ర జలశక్తి మంత్రి ఆదేశించారు. ఇచ్చారు. |
| జూలై 30, 2020 | CWC appraisal, Apex Council ఆమోదం లేకపోతే పనులు చేయొద్దని KRMB పేర్కొంది. |
| అక్టోబర్ 29, 2020 | రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులపై నిర్మాణాన్ని నిలిపివేయాలని ఎజ్జీటీ ఆదేశం ఇచ్చింది |
| జూన్ 25, 2021 | తెలంగాణ ఫిర్యాదు మేరకు పనులు మొదలుపెట్టకూడదని కేఆర్ఎంబీ మరోసారి పేర్కొంది. |
| ఏప్రిల్ 24, 2024 | పర్యావరణ క్లియరెన్స్ లేకుండా పని చేయడంపై వివరణ ఇవ్వండంటూ ఎన్జీటీ ఏపీని కోరింది. |
| ఫిబ్రవరి 27, 2025 | ఏపీ ప్రభుత్వం పర్యావరణ అనుమతుల కోసం డీపీఆర్ ఇవ్వాలంటూ పర్యావరణ అటవీ శాఖ అప్రజల్ కమిటీ సూచించింది. |
| మార్చి 16, 2025 | పర్యావరణ అనుమతుల నిరాకరణ. ఎన్టీజీ ఉత్తర్వులను ఉల్లంఘించి ప్రాజక్టును నిర్మిస్తున్నందునే ఈ ప్రాజెక్టును అనుమతులు రద్దు చేశారు. |

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్... వాస్తవాలేమిటి?

(మొదటి పేజీ తరువాయి)

- అనుమతి లేకుండా ప్రాజెక్టు చేపట్టొద్దంటూ 2020 ఆగస్టులోనే కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలు.
- సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా పనులు చేపట్టవద్దంటూ 2020 జులైలో స్పష్టం చేసిన కేఆర్ఎంబీ.
- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపేయాలని 2020 అక్టోబరులో మరోసారి ఎన్జీటీ ఆదేశం.
- రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పనులు చేపట్టవద్దని 2021లో స్పష్టం చేసిన కేఆర్ఎంబీ
- పర్యావరణ అనుమతులు లేనందున రాయలసీమ లిఫ్ట్ పనులు చేపట్టవద్దంటూ 2024లో స్పష్టం చేసిన ఎన్జీటీ.
- రాయలసీమ లిఫ్ట్ ఏర్పాటు అంశం న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లినా... ఎలాంటి కౌంటర్లు దాఖలు చేయని వైసీపీ ప్రభుత్వం.
- వైసీపీ నిర్వాకం వల్ల నిలిచిపోయిన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు ఎన్జీటీలో న్యాయ పోరాటం చేస్తోన్న కూటమి ప్రభుత్వం.
- కౌంటర్లు దాఖలు చేస్తూ... రాష్ట్ర ప్రభుత్వ వాదనలను వినిపిస్తున్న కూటమి సర్కార్.
- గతేడాది మార్చిలోనే ఎన్జీటీలో కౌంటర్ దాఖలు చేసిన ఏపీ ఇరిగేషన్ శాఖ.
- ఈ నెల 22వ తేదీన ఎన్జీటీలో విచారణకు రానున్న రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ అంశం.
- తన హయాంలో జరిగిన తప్పిదానికి కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఆరోపణలు చేస్తోందంటోన్న ఏపీ ప్రభుత్వ వర్గాలు
- రాయలసీమకు తీరని ద్రోహం చేసింది వైసీపీనేనంటోన్న కూటమి సర్కార్.
- వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఐదేళ్ల కాలంలో ఎందుకు పూర్తి చేయలేకపోయారంటోన్న కూటమి.
- అనుమతులు తీసుకొచ్చే విషయంలో ఎందుకు నాటి వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిందని కూటమి విమర్శలు.
- రాయలసీమలో 102 ప్రాజెక్టుల పనుల్ని ప్రీ-క్లోజర్ చేసి సీమకు తీరని ద్రోహం చేసింది జగన్ మోహన్‌రెడ్డి కాదా..? అంటూ కూటమి ప్రశ్నలు.
- 2014-19మధ్య కాలంలో సీమప్రాంతంలో ఇరిగేషన్ కోసం టీడీపీ ప్రభుత్వం రూ.12,441కోట్లు ఖర్చు పెట్టిందని గుర్తు చేస్తున్న ప్రభుత్వ వర్గాలు.
- 2019-24 మధ్య కాలంలో సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.2011 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని లెక్కలతో సహా వివరిస్తున్న కూటమి ప్రభుత్వం.
- 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీమకు మళ్లీ జలకళ వచ్చేలా చేశామంటోన్న చంద్రబాబు సర్కార్.
- రూ.3870కోట్లతో 100రోజుల్లోనే 738కిలోమీటర్ల మేర హంద్రీ-నీవా కాల్వ వెడల్పు పనులు చేపట్టి.. కుప్పం వరకు నీటిని తరలించామని చెబుతోన్న సీమ మంత్రులు.
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీమ ప్రాజెక్టుల కోసం రూ.6613 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు ఇరిగేషన్ శాఖ వెల్లడి.
- మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు, డ్రిప్ సబ్సిడీలతో సీమ రైతులకు అండగా ఉంటోన్న కూటమి ప్రభుత్వం.
- హార్టికల్చర్ హబ్‌గా చేసి సీమలో సిరులు కురిపించే ప్రయత్నం చేస్తోన్న సీఎం చంద్రబాబు.
- రిజర్వాయర్లలో నీటినిల్వలు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటోన్న కూటమి సర్కార్.

# విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్.. దేశంలోనే తొలిసారి

- సంస్కరణలతో కరెంటు ఛార్జీల తగ్గింపు
- విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం
- మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటన



అమరావతి (చైతన్యరథం): విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో జగన్ అప్పులపాలు చేశారు. 2019లో చంద్రబాబు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. కానీ జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం మోపాడు. విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. కమీషన్ల కోసం అధిక ధరలతో విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని అచ్చెన్నాయుడు విమర్శించారు.

**బాధ్యతాయుత పాలన, చారిత్రాత్మక నిర్ణయాలు**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ హయాంలో నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం రూ. వేల కోట్ల ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వం భరిస్తోంది. 2019-2024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలంటూ ఏపీఈఆర్సీ లేఖ రాసినా, ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని సీఎం చంద్రబాబు చెప్పడం చారిత్రాత్మక నిర్ణయం. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం ఇదే తొలిసారి. ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితం ఇది. ట్రూడౌన్ అమలు ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

**రైతులకు, వినియోగదారులకు నేరుగా లాభం**

జగన్‌రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50కు తగ్గించడం కీలక నిర్ణయం. గత ప్రభుత్వంలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఇప్పుడు రూ.4.70కు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్‌ను కొనుగోలు చేస్తూ, రిన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తోంది. సోలార్ పవర్ విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సోలార్ పవర్ ప్రోత్సాహానికి ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్రం ఇస్తున్న సబ్సిడీపై అదనంగా రూ.20 వేల అధిక సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జగన్ వల్లే నిలిచిన రాయలసీమ 'లిఫ్ట్'!



- ఎన్జీటీ ఆదేశాలతో 2020లోనే ఆగిన పనులు
- తప్పులు దాచి, నీలి మీడియాలో కూటమి ప్రభుత్వంపై విషపు రాతలు
- డ్రామాలు ఆడడం, బురద జల్లడం జగన్‌కు అలవాటే
- రాయలసీమకు అసలు ద్రోహి జగన్
- సీమకు సాగు, తాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదే
- ఏపీ నీటి హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం

విజయవాడ (చైతన్యరథం): రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. జగన్ చేసిన తప్పిదాలను తన సొంత నీలి మీడియా ద్వారా కూటమి ప్రభుత్వానికి ఆపాదిస్తూ బురద జల్లుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబును బూచిగా చూపి రాజకీయ ఉనికి చాటుకోవడం తెలంగాణ రాష్ట్ర అధికార, విపక్షలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. 2020లో ఎటువంటి అనుమతులు లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథక నిర్మాణం చేపడుతున్నామని జగన్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిందన్నారు. ఆ ప్రకటనపై ఆనాటి తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేయడంతో, కేంద్రంతో పాటు ఎన్జీటీ కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నాయన్నారు. ఇదే విషయంపై అప్పట్లో మీడియాలోనూ ప్రచురితమైన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇపుడా తప్పిదాన్ని మభ్య పెడుతూ, తెలంగాణ సీఎం పేరుతో ఆయన సొంత మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ రాయలసీమకు జగన్ చేసిన ద్రోహమేనన్నారు. జగన్ రెడ్డి చేసిన తప్పు చేసి కప్పిపెట్టి, తమ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదన్నారు. విషపు రాతలు మానుకోకుంటే, జగన్ కు ప్రజలే మరింత గుణపాఠం చెబుతారని మంత్రి సవిత హెచ్చరించారు.

**రాయలసీమ ద్రోహి జగన్**

రాయలసీమ ద్రోహి జగన్ అని, తన రాజకీయ ఉనికిని చాటుకోవడం కోసం డ్రామాలు ఆడడం ఆయనకు అలవాటేనని మంత్రి సవిత విమర్శించారు. 2024 ఫిబ్రవరి 26వ తేదీన చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట వద్ద కుప్పం నియోజకవర్గానికి హంద్రీ-నీవా కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు జగన్ డ్రామా ఆడారన్నారు. సినిమా సెట్టింగ్ మాదిరిగా ఓ గేటు పెట్టి... దాన్ని ఎత్తుతున్నట్లు మీడియా ముందు జగన్ హడావుడి చేశారన్నారు. ఆరోజు సాయంత్రానికి అదంతా ఒట్టి మోసమని తెలిపోయిందన్నారు. ప్రారంభించిన గేటు వెంట చుక్క నీరు కూడా పారలేదన్నారు. ఆ మరుసటి రోజు జేసీబీని తీసుకొచ్చి ఆ గేటును అక్కడి నుంచి తరలించిన విషయం మొత్తం మీడియాలో కూడా పెద్ద ఎత్తున ప్రచురితమైందన్నారు. డ్రామాల జగన్ రెడ్డి... ప్రాజెక్టులపై మాట్లాడడం సిగ్గు చేటని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. అయిదేళ్లలో జగన్ రాయలసీమలో ఎక్కడైనా ఒక్క పిల్ల కాలువ తవ్వారా? అని ప్రశ్నించారు. కొత్త ప్రాజెక్టులు కట్టకపోగా, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణను కూడా పట్టించుకోలేదన్నారు. అన్నమయ్య డ్యామ్ గేట్ కొట్టుకుపోయి 42 మంది మృతిచెందినా జగన్ పట్టించుకోలేదని మంత్రి సవిత మండిపడ్డారు.

**ఏపీ నీటి హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు...**

ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ప్రసక్తే లేదని మంత్రి సవిత తేల్చిచెప్పారు. రాయలసీమకు మొదటిసారిగా నీళ్లిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేనన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు 2016-17లో గాలేరు-నగరి కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ నింపి పులివెందుల పైడిపాలెం ప్రాజెక్టుకు లిఫ్ట్ ద్వారా నీరందించిన విషయాన్ని గుర్తు చేశారు. అక్కడి నుంచి సీబీఆర్ ప్రాజెక్టు ద్వారా కడపకు నీరందించామన్నారు.

40 ఏళ్లలో వైఎస్ కుటుంబం చేయలేని పనిని సీఎం చంద్రబాబు చేసి చూపించారని మంత్రి సవిత కొనియాడారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా కుప్పం వరకూ సాగు నీరందించామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు కల్పించిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# గీత ఉపకులాల ఐక్యత, అభివృద్ధే లక్ష్యం



- కూటమి ప్రభుత్వంలో వారికి మేలు
- మహాసభ విజయవంతం అభినందనీయం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాఖపట్నం(చైతన్యరథం): గీత ఉపకులాల ఐక్యత, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గీత కులాల ఐక్య వేదిక మహాసభకు వేలాదిగా తరలివచ్చిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఇటు వంటి భారీఎత్తున సభ నిర్వహించబడటం, ప్రజల ఐక్యతకు నిదర్శ నంగా నిలిచిందన్నారు. సామాజికంగా బలంగా ఏర్పడినప్పుడే నాయకత్వం అభివృద్ధి చెందుతుందని ఈ సభ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గీత ఉపకులాలకు మరింత గుర్తింపు రావడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలి. గీతా ఉపకులాల అభ్యున్నతి కోసం సామాజిక భవనాల స్థాపనను ప్రతిపాదిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వ కాలంలో గీత ఉపకులాలకు 10 శాతం లిక్కర్ లైసెన్సులు సాధించాం. రానున్న రోజుల్లో ఈ వాటాను 20శాతానికి పెంచుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా బలంగా ఉంటేనే భవిష్యత్తులో మరింత ముందుకు సాగగలమని నమ్ము తున్నాం. గీత ఉపకులాల విద్యార్థుల చదువులకు ఈకమిటీ సహకారం అందించాలి. నా వంతుగా నేను కూడా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమావేశానికి సహకరించిన పల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు, గంట శ్రీనివాస్ తనయుడు గంటా రవితేజ, గౌతు శిరీష, కన్నబాబు, వెలగపూడి రామకృష్ణబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, గీత ఉపకులాల నాయకులు పాల్గొన్నారు.

**ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపే లక్ష్యం**

ప్రజలపై అదనపు భారం పడకుండా విద్యుత్ ఛార్జీలను తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టి వినియోగదారులకు ఉపశమనం కలిగించే నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2019–2024 మధ్య కాలంలో విద్యుత్ రంగంలో సుమారు రూ.4,498 కోట్ల నష్టాలు వచ్చాయని, ప్రజలకు భారం తగ్గించేందుకు ఛార్జీల్లో తగ్గింపు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# రాయలసీమ ఎత్తిపోతల పాపం జగన్‌దే

- ఎన్‌జీటీ స్టే ఆర్డర్ తెచ్చింది కూడా వారే
- సీమకు మరణశాసనం రాసింది వైసీపీ కాదా?
- వారి ఐదేళ్లలో రూ.2000 కోట్లే కేటాయించారు
- తెలంగాణ నేతలతో కలిసి రాజకీయ లబ్ధికి యత్నం
- నీళ్లు కావాలా.. గొడవలు కావాలా అంటే..నీళ్లే అంటాం
- వృథా నీరు వాడుకుంటే తెలంగాణకు అభ్యంతరమెందుకు?
- కాళేశ్వరం నీళ్లు తెలంగాణ వాడుకున్నప్పుడు..
- దిగువన పోలవరం నుంచి ఆంధ్రా వాడుకుంటే తప్పేంటి?
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి(చైతన్యరథం): అబద్దాలకు, అభూత కల్పనలకు ప్యాంటు చొక్కా వేస్తే అది జగన్మోహన్‌రెడ్డి అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. నిజానికి, నిల కడకు, నిబద్ధతకు, నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు అని స్పష్టం చేశారు. వైసీపీ అవినీతి కరపత్రికలో ఒక పేజీ అబద్దాలు అచ్చే సినంత మాత్రాన రాష్ట్ర ప్రజలు వారిని నమ్మేస్థితిలో లేరని హితవు పలికారు. రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయ ని ద్రోహం జగన్ చేశారని దుయ్యబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి 2020 మే 5న ఆమోదముద్ర వేసింది ఆనాటి జగన్ ప్రభుత్వమే అని చెప్పారు. అదే నెల 20న ఎన్‌జీటీ స్టే ఆర్డర్ తెచ్చింది కూడా వారేనని, వాస్తవాలు బయటపెట్టారు. చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులకు ఐదేళ్ల తన హయాంలో జగన్ కేటాయించింది కేవలం రూ.2000 కోట్లు మాత్రమే అని గణాంకాలు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాయలసీమ ప్రాజెక్టులకు 8 వేల కోట్లు ఖర్చు పెట్టా మన్నారు. ఐదేళ్ల హయాంలో మీరు పూర్తి చేయలేని హంద్రీనీవాను మేము ఒక సంవత్సరంలోనే పూర్తి చేసి చూపించామని వివరిం చారు. రాయలసీమ మీద అంత ప్రేమ ఉంటే 5 ఏళ్ల పాలనలో హంద్రీనీవాకు ఒక్క రూపాయి ఖర్చు, ఒక్క తట్ట మట్టి కూడా ఎందుకు వేయలేదని వైసీపీ నేతలను ప్రశ్నించారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 738 కిలోమీటర్ వరకు, మడకశిర బ్రాంచి 493 కి.మీ. అమరాపురం చెరువు వరకు కృష్ణమ్మ నీటిని తీసుకు వెళ్లిన ఘనత చంద్రబాబుదే అన్న సంగతి జగన్‌రెడ్డి అండ్ కోకు తప్ప..రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు. శ్రీకృష్ణదేవరా యలు తర్వాత చంద్రబాబు హయాంలోనే రాయలసీమ చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయని స్పష్టం చేశారు.

### వృథా నీటిని వాడుకుంటే తప్పేంటి?

సంవత్సరానికి 3 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో కలిసి పోతుంటే..అందులో 200 టీఎంసీలు వాడుకుంటే తెలంగా ణ నాయకులకు అభ్యంతరం ఎందుకు అని ప్రశ్నించారు. నీళ్లు కావాలా గొడవలు కావాలా అంటే మేము నీళ్లు కావాలంటామని సూటిగా సమాధానం చెప్పారు. కాళేశ్వరం ద్వారా గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే తప్పు లేనిది, దిగువన పోలవరం నుంచి ఆంధ్రాకు ఉపయోగిస్తే తప్పేంటి? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ నేతల వివాదాలను మన రాష్ట్రంలో చొప్పించి.. వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం అవివేకమని మండిపడ్డారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు బాగుండాలనేదే ముఖ్యమంత్రి చంద్రబా బు ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని నీటి వనరులను సద్వినియోగం చేసుకుని కరువు రహిత రాష్ట్రంగా చేయాలనేది చంద్రబాబు ధ్యేయమన్నారు. అందునా ప్రత్యేకించి రాయలసీమ కు సంబంధించి అన్ని రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేసి రతనాలసీమగా మార్చాలని అనునిత్యం తపిస్తున్నారన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ అబద్దాలు, అసత్య ప్రచారాలతో అభివృద్ధికి అడ్డు తగులుతూ రాయలసీమకు మరణ శాసనం రాస్తున్నది వాస్తవం కాదా అంటూ మండిపడ్డారు.

# నాడు సైంధవ పాత్ర..!

- నేడు తన ఘనతేనని చెప్పుకునేందుకు తహతహ
- ఊసరవెల్లులూ చిన్నబోయేలా భోగాపురంపై జగన్ సిగ్గులేని మాటలు

అమరావతి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కమర్షియల్ ఆపరేషన్లకు సిద్ధం కావడం కూటమి ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం. అయితే ఇప్పుడు ఈ ఎయిర్ పోర్టు క్రెడిట్ తనదేనని చెప్పుకునేందుకు జగన్ రెడ్డి ఏ మాత్రం సిగ్గుపడటం లేదు. చరిత్ర చూస్తే జగన్ రెడ్డి భోగాపురానికి సైంధవుడిగా చాలా కాలం అడ్డుపడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన సైంధవులే నేడు.. తమ ఘనత అని చెప్పుకునేందుకు ముందుకు వస్తున్నారు. రాజకీయం అంటే ఇలాగే ఉంటుందేమో. గత టీడీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకించారు. భూసేకరణ సమయంలో రైతులకు అండగా ఉంటామని చెబుతూ వారిని రెచ్చగొట్టాడు. అసలు భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణమే వేస్ట్ అన్నాడు. బుద్ర ఉన్నవాడెవడూ భోగాపురం ఎయిర్ పోర్ట్ కట్టరు అన్నాడు. భోగాపురంలో ఎయిర్‌పోర్టు అవసరమే లేదు, విశాఖ విమానాశ్రయాన్ని విస్తరిస్తే సరిపోతుంది అంటూ గందరగోళం సృష్టించారు. తాము అధికారంలోకి వస్తే రైతుల భూములు తిరిగి ఇచ్చేస్తామన్న హామీలతో ప్రాజెక్టును వివాదాస్పదం చేశారు. 2019లో అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం గతంలో జరిగిన టెండర్లను రద్దు చేసింది. ఏళ్ల తరబడి నానబెట్టి, భూముల కేటాయింపులో కోతలు పెట్టి, మళ్లీ టెండర్లు పిలిచి 2023లో శంకుస్థాపన నాటకం ఆడారు. చంద్రబాబు హయాంలోనే మొదలవ్వాల్సిన పనులు కేవలం జగన్ కారణంగా నాలుగేళ్లు ఆలస్యమయ్యాయి. ఆయన నిర్వాకంతోనే ఇంత కాలం ఎయిర్ పోర్టు ఆలస్యమయింది. తీరా ఇప్పుడు సీఎం చంద్రబాబు కృషితో పనులు పూర్తయితే.. ఇది మా ఘనత అని చెప్పుకోవడానికి ఏ మాత్రం సిగ్గుపడటంలేదు. 5 ఏళ్ళు గాలికి వదిలేసి నేడు భోగాపురం మొత్తం నేనే కట్టేసా అని చెప్పుకుంటున్న జగన్‌ను చూస్తే ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయి.

### చంద్రబాబు ముందుచూపు

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాజెక్టుకు పునాది వేసింది చంద్రబాబు నాయుడు. 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయిన తర్వాత, విశాఖపట్నాన్ని గ్లోబల్ సిటీగా మార్చాలనే లక్ష్యంతో 2015లోనే ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. భూసేకరణ, కేంద్ర అనుమతులు, జీఎంఆర్ సంస్థతో ఒప్పందాలు ఇలా అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, 2019 ఫిబ్రవరిలో ఆయన శంకుస్థాపన కూడా చేశారు. ఉత్తరాంధ్రను పారిశ్రామికంగా, పర్యాటకపరంగా ప్రపంచ పటంలో నిలపాలనేది ఆయన వ్యూహం. దీనికి ఆనాడు జగన్ అడుగడుగునా అడ్డుతగిలారు.

### కూటమి ప్రభుత్వంలో వేగంగా పనులు

కూటమి ప్రభుత్వం వచ్చాక విమానాశ్రయ పనులు ఊపందుకున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా పనులను పర్యవేక్షిస్తూ, జీఎంఆర్ సంస్థతో సమన్వయం చేసుకుని, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే ప్రాజెక్టును 96 శాతం పైగా పూర్తి చేసి, నేడు ట్రయల్ రన్ నిర్వహించే స్థాయికి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఢిల్లీ నుంచి విమానం భోగాపురం గడ్డపై ల్యాండ్ అవ్వడం అనేది కేవలం ఒక విమానం రాక కాదు.. అది ఒక నాయకుడి విజన్ . ఒక ప్రాంతం సాధించిన విజయం.

## భోగాపురంపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

**- ఎంపీ కలిశెట్టి మండిపాటు**

విజయనగరం (చైతన్యరథం): భోగాపురం విమానాశ్రయం గురించి మాట్లాడే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఏదో సహాయ సహకారాలు అందించినట్లు మాట్లాడుతున్నారంటూ జగన్‌పై కలిశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై కోర్టు వెళ్తామంటూ అడ్డుకుంటామన్న సందర్భంగా లేదా అని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా



ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్‌కి మతిమరుపు ఉందొచ్చు.. కానీ విజయనగరం ప్రజలతోపాటు అధికారులకు జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇంకా గుర్తున్నాయని పేర్కొన్నారు. గతంలో సీఎం చంద్రబాబు హయాంలో భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధమవుతోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌ను ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రస్తావించారు. ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాల్లో 500 ఎకరాలు భూమిని కాజేయాలని వైసీపీ జగన్మోహన్ రెడ్డి చూశారని విమర్శించారు.

## భోగాపురం సాకారం కూటమి ప్రభుత్వ ఘనత

**- జగన్ వైఖరి సిగ్గుచేటు**

**- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి (చైతన్యరథం): భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టును ఏపీకి గేమ్ ఛేంజర్‌గా విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభివర్ణించారు.ఈ విమా నాశ్రయంతో ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి పథంలో దూసు కెళుతుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఎర్రబస్సు కూడా రాని ఊరికి ఎయిర్ పోర్ట్ ఎందుకు అంటూ నాడు జగన్ అవహేళనగా



మాట్లాడారు. విశాఖకి 40కి.మీ దూరం లేని భోగాపురంలో మరో ఎయిర్ పోర్ట్ ఎందుకంటూ భూములి వ్వొద్దని జగన్ రైతుల్ని రెచ్చగొట్టారు. నేడు మాత్రం భోగా పురం తమ ఘనత అంటూ జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటు, ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని మంత్రి డా.స్వామి ధ్వజమెత్తారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్

- సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్లే భోగాపురం సాకారం
- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులో వ్యాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకర పరిణామంగా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ విమానయాన రంగంలో ఇది చారిత్రాత్మక ఘట్టం అన్నారు. ఉత్తరాంధ్ర



అభివృద్ధికి భోగాపురం ఎయిర్ పోర్టు ఎంతగానో దోహదపడుతుంది. ఉత్తరాంధ్ర ప్రాంతీయ కనెక్టివిటీ బలోపేతం, ప్రాంతీయ అభివృద్ధికి బాటలు వేయనుంది. జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కావడంతో పాటు ప్రజలకు అందుబాటులోకి రాబోతుండటం మంచి పరిణామం. విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకెళుతుంది. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌తో భవిష్యత్తులో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయడం ద్వారా నిర్దిష్ట గడువులో ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి చేయగలిగాం. దూరదృష్టితో నాడు భోగాపురం ఎయిర్ పోర్టుకు శ్రీకారం చుట్టినా.. నేడు సకాలంలో నిర్మాణం పూర్తి చేసినా.. ఆ ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీసీల అభ్యున్నతికి తోడుగా కూటమి ప్రభుత్వం

- టీడీపీతోనే బీసీలకు రాజకీయ ప్రోత్సాహం
- బీసీల్లో వెనుకబాటు తనాన్ని పారదోలేలా కలిసి నడుద్దాం
- ఉద్యోగులు నెలలో ఒక రోజు తోటి బీసీల కోసం పని చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి క్షేత్రస్థాయిలో వివరించాలి
- బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలో మంత్రి కొల్లు రవీంద్ర




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని బీసీలందరినీ అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షత్రంలో ఆదివారం బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర మహాసభలో బీసీ సంక్షమ శాఖ మంత్రి ఎస్.సవితతో కలిసి మంత్రి రవీంద్ర పాల్గొన్నారు. జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. త్వరలోనే విజయవాడలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను లక్ష మందితో ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ, ఓబీసీ ఉద్యోగులంతా ఒకే వేదికపైకి రావడం, సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉంది. దేశ జనాభాలో సగానికి పైగా బీసీలే ఉన్నాం. అయినప్పటికీ ఇంకా చాలా ప్రాంతాల్లోని బీసీలు వెనుకబాటు తనాన్ని ఎదుర్కొంటున్నారు. అందుకు ప్రధాన కారణం స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లైనా ఇంకా మనలో ఐక్యత రాకపోవడమే. మనలో ఐక్యత లేకపోవడం వలనే క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రిజర్వేషన్ల నుండి ఉద్యోగ నియామకాల వరకు అవస్థలు పడుతున్నాం. మనం ఏకమై, మన వారిని అవగాహన పరిచినపుడే అందరం ఎదుగుతామని మంత్రి రవీంద్ర ఉద్బోధించారు.

### ఆ ఘనత ఎన్టీఆర్‌దే..

ఒకప్పుడు బీసీలు అంటే ఓటర్లుగా మాత్రమే ఉండేవారు. కానీ, టీడీపీ ఆవిర్భావం తర్వాత బీసీలను ఓటర్లుగా కాకుండా రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. సంక్షమ పథకాల్లో భాగస్వాముల్ని చేశారు. గతంలో నేను బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో అనేకానేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశాం. విదేశీ విద్య లాంటి పథకాలు తీసుకొచ్చాం. కేంద్ర ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న పథకాలను ఐదేళ్ల వైసీపీ పాలనలో సద్వినియోగం చేసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఆ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. కేంద్రం బీసీల కోసం కేటాయించే ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకుందామని మంత్రి రవీంద్ర అన్నారు.

గత ఐదేళ్లు బీసీ విభాగానికి అధ్యక్షుడిగా పని చేసే అవకాశం లభించింది. క్షేత్రస్థాయిలో తిరిగి బీసీల అభ్యున్నతికి ఏం చేయాలో తెలుసుకున్నాం. ప్రత్యేకంగా చేతి వృత్తులు, కుల వృత్తులపై ఆధారపడిన వారిని అభివృద్ధి బాటలో నడిపించేందుకు అనేక నిర్ణయాలు తీసుకున్నాం. ఇప్పటికీ పంచాయతీ కార్యాలయాల్లో అడుగుపెట్టని వర్గాలు అనేకం ఉన్నాయి. వారిలో రాజకీయ చైతన్యం కల్పించాం. మనలో వెనుకబాటు తనానికి అవగాహనా లోపమే కారణమని గుర్తించాం. గత ఐదేళ్లు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాం. ఉద్యోగులు కూడా నెలలో ఒక రోజు బీసీల అభ్యున్నతి కోసం, వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం కోసం పని చేయాలని మంత్రి రవీంద్ర విన్నవించారు.

### బీసీ రక్షణ చట్టంతో అండ

బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు నివారించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టానికి రూపకల్పన చేస్తున్నాం. బీసీలపై దాడి చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పిస్తాం. గతంలో తప్పుడు కేసులు పెట్టి వేధించారు. దాడులు చేశారు. హత్యలు చేసినా పట్టించుకున్న నాథుడే లేడు. చివరికి సీనియర్ నాయకులు అయ్యన్న పాత్రుడు, యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడు లాంటి వారిపై అక్రమ కేసులు పెట్టారు. తప్పుడు కేసులో నన్ను కూడా అరెస్టు చేశారు. బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు స్వయం ఉపాధి రుణాలు అందిస్తున్నాం. పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవసరమైన మేరకు స్థలం కేటాయించి, తోడ్పాటు అందిస్తాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సబ్సిడీలను అందిస్తాం. బీసీ జన గణన చేయాలని తీర్మానించాం. బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేశాం. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న ఏడు లక్షల మంది బీసీ ఉద్యోగులు ఒక్క మాట ఒకే బాట అనేలా నడవాలి. అప్పుడే మన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# విద్యుత్ ఛార్జీలపై మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

- ప్రజలను మోసం చేసిన గత వైసీపీ ప్రభుత్వం
- జగన్ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారు
- విద్యుత్ రంగంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి
- ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
- ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ప్రభుత్వమే భరిస్తోంది
- హెూంమంత్రి వంగలపూడి అనిత




నక్కపల్లి (చైతన్యరథం): విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎలా వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని, అప్పట్లో విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. ఈ పరిస్థితికి భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆదివారం మంత్రి అనిత మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని హెూం మంత్రి అనిత తెలిపారు. అలాగే ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి తమ జేబులు నింపుకున్నారని, విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు.

### రైతులు, వినియోగదారులకు లబ్ధి

అక్వా రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జగన్ పాలనలో యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కు తగ్గించారని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వం రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.4.70కే కొనుగోలు చేస్తోందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేయడమే లక్ష్యమని అన్నారు.

### రెన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యం

రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సోలార్, పవన విద్యుత్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు.

### రెవెన్యూ శాఖ ప్రక్షళన

రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై ఎవరి బొమ్మలు వేసుకున్నారో ప్రజలకు తెలుసునని, సమాధి రాళ్లపై కూడా బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు.ఎన్డీఏ ప్రభుత్వం రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసిందని, 2026 సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా భావించవచ్చని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు హెూం మంత్రి అనిత తెలిపారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో

# తొలి విమానం ల్యాండ్

- ఏపీ విమానయాన రంగంలో చారిత్రాత్మక ఘట్టం
- ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- తప్పుడు వ్యాఖ్యలు చేసిన జగన్ క్షమాపణ చెప్పాలి
- స్త్రీశిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాఖపట్నం(చైతన్యరథం): ఏపీ విమానయాన రంగంలో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకుందని మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. భోగాపురం ద్వారా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.




రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు దూరదృష్టి అపూర్వం. దిశా నిర్దేశంతో ముందుకు నడిపిన నాయకత్వానికి అభినందనలు. ప్రాజెక్టు పురోగతికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి వేగం పెరిగింది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విషయంలో తప్పుడు వ్యాఖ్యలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ముందుగా ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. గతంలో "భోగాపురం ఎయిర్ పోర్ట్ కట్టేది బుర్రలేనోళ్లు" అని అవమానకర వ్యాఖ్యలు చేసిన వారు.. ఈరోజు అదే ఎయిర్‌పోర్ట్‌కి స్వాగతం చెబుతానంటూ చెప్పడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బ తీసిన వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలి. ఉత్తరాంధ్రను ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చేందుకు కృషి కొనసాగుతుంది. ప్రజల ఆశయాలకు న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

# దేశంలోనే ట్రూడౌన్ అమలు చేసిన తొలి రాష్ట్రం

- ఏపీలో చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం
- ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడకుండా చర్యలు
- దాదాపు రూ.4,500 కోట్లు భరిస్తూ ప్రజలకు మేలు
- విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు రూ.13 పైసలు తగ్గింపు
- డిస్కంల పెంపు ప్రతిపాదనలను తిరస్కరిస్తూ మేలు
- ట్రూ అప్ ఛార్జీల పేరుతో గత పాలనలో జగన్ బాదుడు
- రూ.32 వేల కోట్ల పైనే భారం మోపి నడ్డి విరిచారు
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

అమరావతి(చైతన్యరథం): పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు, గృహ వినియోగదారులపై నూతన సంవత్సరంలో విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ రంగంలో తీసుకుంటున్న సంస్కరణలలో భాగంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు ప్రజలపై పడుతున్న విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధ మైంది. విద్యుత్ ఛార్జీలను పెంచేందుకు ఏపీఈఆర్సీ ప్రభుత్వం ముందు ట్రూ అప్ ప్రతిపాదనలు పెట్టారు. సాధారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటే, ట్రూ అప్ ఛార్జీలను పెంచక తప్పని పరిస్థితి. కానీ నాడు ప్రతిపక్షంలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని సీఎం చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు.. నేడు ఇచ్చిన మాటకు కట్టుబడి సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారిపై మరింత ఆర్థిక భారం మోపడం ఇష్టం లేక ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆ ప్రతిపాదనలను తిరస్కరించినట్లు చెప్పారు. ఈ మేరకు ఏపీఈఆర్సీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ కూడా రాసినట్లు వివరించారు.

### గత ప్రభుత్వంలో కమీషన్లకు కక్కుర్తి పడి..

2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే సమయానికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగంలో అనిశ్చిత్తి నెలకొనడంతో పాటు నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు నరకం



చవిచూశారు. దీంతో గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచి రూ.32వేల కోట్ల అదనపు భారం ప్రజలపై వేసి సామాన్యుడి నడ్డి విరించింది నాటి వైసీపీ ప్రభుత్వం. కమీషన్లకు కక్కుర్తి పడి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసి, విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకుని తమ జేబులు నింపుకున్న వైసీపీ నేతలు విద్యుత్ రంగానికి మాత్రం రూ.1.29లక్షల కోట్లు అప్పులుగా మిగిల్చారు. ప్రజలకు అండగా నిలవాలనే ఏకైక ఆలోచనతో కూటమి ప్రభుత్వం ట్రూ అప్ భారాన్ని భరించాలని నిర్ణయించుకుంది. కాబట్టి ట్రూ అప్ ఛార్జీల మొత్తాన్ని తామే డిస్కంలకు చెల్లిస్తామని స్పష్టం చేస్తూ లేఖలో పేర్కొంది. తద్వారా నేడు మొత్తంగా రూ.4,497.89 కోట్ల విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా భరించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇందులో భాగంగా ఎస్పీడీసీఎల్ పరిధిలో రూ.1551.69 కోట్లు, సీపీడీసీఎల్ పరిధిలో రూ.1163.05 కోట్లు, ఈపీడీసీఎల్ పరిధిలో రూ.1783.15 కోట్ల మేర భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు అధికారం చేపట్టిన ప్రతీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలు పెంచుతూ పోవడమే తప్ప విద్యుత్ ఛార్జీలను ట్రూడౌన్ చేసిన చరిత్ర లేదు.. నేడు తొలిసారి రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఛార్జీలు ట్రూడౌన్ చేసిన చరిత్ర మాత్రం నేటి కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందని తెలిపారు. నేడు రాష్ట్రంలో ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు మేరకు భారం తగ్గనుంది. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.. ముఖ్యంగా వైసీపీ పాలనలో యూనిట్ విద్యుత్ రూ.5.19లకు కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.70లకు కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గించింది. అదే సమయంలో ఆక్వా రైతులపై యూనిట్ విద్యుత్ నాడు రూ.3.50 వసూలు చేస్తే, నేడు కూటమి ప్రభుత్వంలో యూనిట్ రూ.1.50 పైసలకు తగ్గించి ఆక్వా రైతులకు అండగా నిలిచింది. అలాగే రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, సోలార్, పవన విద్యుత్‌లకు అధిక సబ్సిడీలను అందిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

## పాలకొల్లు డయాలసిస్ సెంటర్‌లో మెరుగైన సేవలు



- అదనంగా రెండు బెడ్ల ప్రారంభం
- మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు(చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా అన్ని సౌకర్యాలు పెంచుతున్నామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆది వారం పాలకొల్లు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌లో అదనంగా రెండు బెడ్‌లను కూటమి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. వైద్య సేవలు పొందుతున్న రోగులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు డయా లసిస్ రోగులకు సంబంధించి 50, 100 కిలోమీటర్ల దూరంలో గల రాజమండ్రి, అమలాపురం, భీమవరం, తణుకు, తాడేపల్లి గూడెం ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని, కొన్ని సందర్భాల్లో స్లాట్ వల్ల అర్ధరాత్రి సైతం వెళు తున్నామని తన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ నాయకులను కలిసి కోరగా చేస్తామని చెప్పి కాలయాపన చేసి అసలు పట్టించుకోలేదని తెలిపారు. పాలకొల్లులో డయాలసిస్ సెంటర్‌ను మీరైనా ఏర్పాటు చేయాలని కోరగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాట నిలబెట్టుకుంటూ ఏడాది లోపే సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తొలిగా మంజూరు చేసిన రెండిట్లో ఒకటి పాలకొల్లుకు తీసుకు రావడం జరిగిందన్నారు. డయాలసిస్ సెంటర్‌ను ఐదు బెడ్‌లతో ప్రారంభించగా, నేడు తొమ్మిదికి చేరుకున్నాయని వివరించారు. రోజుకు 27 మంది వరకు సేవలు అందుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో డయాలసిస్ సెంటర్‌లో మరిన్ని అదనపు సౌకర్యాలు కల్పించి మరింత మెరుగైన వైద్యసేవలు అందేలా శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేదల వైద్యంపై చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధురి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ

- వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఇంద్రధనస్సు
- సీఎం చంద్రబాబు అంకితభావంతో పనిచేస్తున్నారు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ



ఒంగోలు(చైతన్యరథం): దివ్యాంగుల సంక్షమానికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు సాంఘిక, దివ్యాంగు ల సంక్షమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించు కుని ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టిలోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇంద్రధనస్సు లాంటి 7 వరాలను ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల కోసం ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, స్థానిక సంస్థలు.. ఇతర కార్పొరేషన్లలో దివ్యాంగులకు నామినేషన్ ప్రాతిపదికన ప్రాతినిధ్యం, ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర మైనార్టీలకు మాదిరిగానే దివ్యాంగులకు కూడా అందించడం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి పథకాలను దివ్యాంగులకు కూడా అందుబాటులోకి తేవడం, టిట్కో వంటి బహుళ అంతస్తులుకలిగిన ప్రభుత్వ హౌసింగ్ పథకాలలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లాట్ల కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ఏపీ రెసిడెన్షియల్ కాలేజీ ల్లో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు అక్కడే భద్రత పెన్షన్ల పంపిణీ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను మార్చి నెలాఖరులోగా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంక్షేమ కార్యక్రమ ఫలాలను లబ్ధిదారులకు వేగంగా అందించేలా త్వరలోనే దివ్యాంగుల సంక్షమశాఖ సహాయ సంచాలకుల పోస్టుల్లో ఒక జిల్లాలో దృష్టి లోపం ఉన్న అధికారికి పోస్టింగ్ కూడా ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు ప్రత్యేక ఉపకరణాలను అందిస్తున్నామన్నారు. క్రీడల్లో రాణిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దృష్టి లోపం ఉన్నప్పటికీ ఇటీవల విశేష ప్రతిభ చూపిన క్రికెటర్లు కరుణకుమారి, దీపికలను ఏకంగా ముఖ్యమంత్రి అభినందించి, ప్రోత్సాహకాలను ప్రకటించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. దివ్యాంగులను అవహేళన చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. జిల్లాలో దివ్యాంగుల కోసం హాస్టళ్ళు నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయించా లని ఇప్పటికే కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం ఉపయోగపడే యూడీఐడీ కార్డులను దివ్యాంగులందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల సంక్షమశాఖ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి చేతులమీదుగా ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. లూయిస్ బ్రెయిలీ క్యాలెండర్‌ను, దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండరును కూడా ఈ కార్యక్రమంలో మంత్రి ఆవిష్కరించారు.

# అగ్ని ప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వాలి

## హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశం - బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడి



అనకాపల్లి(చైతన్యరథం): రాంబిల్లి మండలం అచ్యుతాపురం, ఏపీఎస్ఈజెడ్‌లో ఎస్సీఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటనపై రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం అగ్ని ప్రమాద సంఘటనా స్థలాన్ని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిమితికి మించి కెమికల్స్ నిల్వ చేయడంపై ప్రశ్నించారు. ప్రమాదానికి గల కారణాలపై రెండురోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు తక్షణమే స్పందించారని, ఫైర్ సేఫ్టీ అధికారులు ప్రమాద ఘటన స్థలానికి వెంటనే చేరుకుని మంటలు అదుపు చేయడం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, సంఘటనకు బాధ్యులైన కంపెనీ ప్రతినిధులపై చట్టపరంగా చర్యలు తీసుకుం టామని, ఎవరిని ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి అనిత ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఎస్.రాయవరంమండలం దార్లపూడిలో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. దార్లపూడి గ్రామంలో నాబార్డ్ నిధులు కోటి రూపాయలతో నిర్మించబోయే రహదారికి శంకుస్థాపన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దార్లపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.2.05 కోట్లతో నిర్మించిన టైప్4 హాస్టల్‌ను ప్రారంభించారు. అదనంగా రూ.15.58 లక్షల నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా దార్లపూడి గ్రామ శివారులోని కాలనీ వాసులు తమ తాగునీటి సమస్యను మంత్రికి వివరించగా, ఆమె సానుకూలంగా స్పందించారు. 10 రోజులలోపు నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే త్వరలోనే రహదారి పనులు ప్రారంభిస్తామని హామీఇచ్చారు.అనంతరం నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం-రాజయ్యపేట మధ్య నాబార్డ్ నిధులు కోటి రూపాయలతో నిర్మించబోయే రహదారికి శంకుస్థాపన చేశారు.

---

# ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

- క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే భూ యజమాని వివరాలు
- రైతులు గుండెలపై చెయ్యేసుకుని నిద్ర పోవచ్చు
- జగన్ బొమ్మ ఉన్నవి ఉంటే అరిష్టం..తిరిగి ఇచ్చేయాలి
- భూ హక్కులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే లక్ష్యం
- డిజిటల్ రికార్డులతో పారదర్శకత, వివాదాలకు చెక్
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు(చైతన్యరథం): ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామంలో "మీ భూమి మీ హక్కు" నినాదంతో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డి పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ముద్రిం చిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గత ప్రభుత్వం పంపి ణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు చట్టబద్ధత లేవివని, అవి ఇంట్లో ఉంటే అరిష్టమని వ్యాఖ్యానించారు. వాటిని తిరిగి ఇచ్చే యాలని రైతులను కోరారు. ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్, భద్రతా ప్రమాణాలతో ప్రస్తుతం అందిస్తున్న పాస్ పుస్తకాలు పూర్తిగా చట్టబద్ధమైనవని తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన పూర్తి వివరాలు తక్షణమే కనిపిస్తాయని, వీటిలో ఎలాంటి మార్పులైనా డేటా సెంటర్ ద్వారా మాత్రమే చేయగలమని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పు జరిగినా వెంటనే సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఎన్నికలకు మూడు నెలల ముందు 35 లక్షల మంది రైతుల పాస్ పుస్తకాలను మార్చిందని, కోటి మంది రైతుల భూ హక్కులను గందర గోళానికి గురిచేసిందని విమర్శిం చారు. రీసర్వే పేరుతో హద్దు రాళ్లపై కూడా గత సీఎం బొమ్మలు ముద్రించి రూ.650 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వీటి స్థానంలో ప్రస్తుతం ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశామని మంత్రి ప్రక టించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూఅప్ చార్జీలను వసూలు చేసిందని, ఇక నుంచి ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వం ఏడాదికి రూ.4,497 కోట్లను భరిస్తుందని తెలిపారు. తిరుపతి రీజియన్ పరిధిలో రూ.1,551. 69 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

**పెరుమాళ్లపాడు శివాలయం పునర్నిర్మాణానికి నిధులు**

ఆత్మకూరు నియోజక వర్గంలోని సంగం మండలం అన్నారెడ్డిపా లెం, చేజర్ల మండలం పెరుమాళ్లపాడుకు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేశామని తెలిపారు. పెరుమా ళ్లపాడులోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరుచేసి, శుభ ముహూర్తంలో పనులు ప్రారంభిస్తా మని చెప్పారు. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి రైతులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలపనేని నర్సమ్మ, ఆర్డీవో పావని, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



---

# రూ.54 కోట్లతో క్రీడా వసతుల ప్రాజెక్టులు

- తిరుపతిలో క్రీడల అభివృద్ధికి 28.30 ఎకరాలు
- కొమ్మాదిలో రూ.25 కోట్లతో ఆధునిక స్టేడియం
- శ్రీకాకుళంలో కోడిరామ్మూర్తి స్టేడియం అభివృద్ధి
- కాకినాడలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు చర్యలు
- త్వరలో క్రీడాకారులకు రూ.8 కోట్ల బకాయిల చెల్లింపు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



విజయవాడ(చైతన్యరథం): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) ప్రధాన కార్యాలయంలో శాప్ చైర్మన్ అనిమిని రవినా యుడు క్రీడలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. 2025లో రాష్ట్ర క్రీడా శాఖకు, ముఖ్యంగా క్రీడాకారుల సంక్షేమం, క్రీడా రంగ అభివృద్ధికి నిరంతర సహకారం అందించిన మీడియా సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. 2026లోనూ మీడియా మద్దతు కొనసాగా లని ఆకాంక్షించారు. గతంలో రాష్ట్ర క్రీడా విభాగం స్పష్టమైన క్రీడా విధానం లేకుండా, సరైన మౌలిక వసతులు లేని పరిస్థితుల్లో నిద్రాణావస్థలో కొనసాగిందని పేర్కొన్నారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీ లేకపోవడంతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పాలసీ రూపకల్పనలో మీడియా ప్రతినిధులు, క్రీడా సంఘాలు, ప్లేయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, త్వరలోనే అవసరమైన మార్పులు, సవరణలు చేయనున్నట్లు వెల్లడించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్, ఏసియన్ గేమ్స్‌లను లక్ష్యంగా శాప్ అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రంలోనూ అనుసరించి చేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ దిశగా క్రీడల్లో ముందున్న తమిళనాడు సహా దాదాపు 17 రాష్ట్రాల క్రీడా విధా నాలు, పనితీరును అధ్యయనం చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి కోసం సుమారు రూ.54కోట్ల విలువైన ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి చేసి అన్ని ప్రాంతాల్లో పారదర్శకంగా పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. శాశ్వత క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి భాగంగా శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు, విశాఖపట్నం కొమ్మాదిలో సుమారు రూ.25 కోట్లతో ఆధునిక స్టేడియం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. విజయనగరంలో ఈ ఏడాదే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే అరకు-పాడేరు ప్రాంతాల్లో క్రీడల్లో ప్రతిభ ఉన్న గిరిజన పిల్లల కోసం ఎస్టీ కంపోనెంట్ నిధులు, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాకినాడలో ఖేలో ఇండియా పథకం కింద సింథటిక్ ట్రాక్ పూర్తి చేసి అక్కడే క్రీడా అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాటర్ గేమ్స్‌తో పాటు మల్టీ పర్పస్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాజమండ్రిలో అమరావతి పుష్కరాల పేరుతో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ఇప్పటికే ప్రారంభమైందని, అలాగే ఏలూరులో వెయిట్‌లిఫ్టింగ్ తదితర క్రీడలకు అనుకూలంగా సుమారు రూ.8.10కోట్లతో మరమ్మతులు త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొ రేషన్ స్టేడియాన్ని ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి శాప్ చర్యలు చేపడుతోందని, అలాగే గుంటూరులోని బీఆర్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ స్టేడియాలు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు కేంద్రాలుగా నిలవను న్నాయని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో క్రీడల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్‌కు 28.30 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కబడ్డీ అసోసి యేషన్‌లో పాత, కొత్త సభ్యులతో కూడిన మిక్స్‌డ్ అసోసియేషన్ కారణంగా కొంతకాలంగా వివాదాస్పద పరిస్థితి నెలకొన్నట్లు తెలిపారు. ఒక మహిళ 28 మంది క్రీడాకారుల సర్టిఫికెట్లు నకిలీవని ఆరోపణలతో ఫిర్యాదు చేయగా త్రిసభ్య కమిటీని ఏర్పా టు చేసి సర్టిఫికెట్లను పరిశీలించిందని చెప్పారు. కొందరి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు నకిలీవని నిర్ధారణ కావడంతో, వారి మీద చట్ట రమైన చర్యల నిమిత్తం స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడా యాప్‌లో సంబంధిత సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. క్రీడాకారులు శాప్ ద్వారా గుర్తింపు పొందిన క్రీడా సంఘాలు నిర్వహించే టోర్నమెంట్లలో మాత్రమే పాల్గొనాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని క్రీడా సంఘాలు 2026 జనవరి 15 లోపు క్రీడా యాప్‌లో తమకు సంబంధించిన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని కోరారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో క్రీడాకారులకు రావాల్సిన బకాయిలు సుమారు రూ.16 కోట్లను విడుదల చేసినట్లు చెప్పారు. ఫిబ్రవరి నెలలో మరో రూ.8కోట్లను క్రీడాకారులకు అందించనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ ఛార్జీల తగ్గింపునకు చర్యలు

- రూ.4789 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది
- ప్రజలు ఇబ్బంది పడకూడదన్నదే చంద్రబాబు ఉద్దేశం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు/ ఏలూరు(చైతన్యరథం): రాష్ట్రంలో రానున్న రోజులలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబం ధాల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారులకు వస్తే ఛార్జీలు పెంచబోమని మాటకు తాము కట్టుబడి ఉన్నామని, అంతేకాక ప్రస్తుతం ఉన్నా విద్యుత్ ఛార్జీలు తగ్గించేందుకు సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలకు మంచి చేసే తమ ప్రభుత్వం ట్రూ డౌన్‌తో రూ.4789 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా తగ్గించిందన్నారు. 2019 ముందు తమ ప్రభుత్వ సమయంలో వేలాది కోట్లతో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు నెల కొల్పి రూ.2.49లకే విద్యుత్ అందిస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, కక్షపూరిత ధోరణితో గత ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. సోలార్, విండ్ విద్యుత్ సంస్థలు రూ.2.49 పైసలకే విద్యుత్ సరఫరాల చేస్తామన్నా.. గత ప్రభుత్వం వాటిని వ్యతిరేకించి రూ.5.19, రూ.5.50లకు అధిక రేట్లకు ఓపెన్ మార్కెట్లో విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకుని, విద్యుత్ భారాన్ని ప్రజల నెత్తిన వేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా ట్రూ అప్ పేరుతో రూ.4789 కోట్లు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందన్నారు. ఆ భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని, తమ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. సోలార్, విండో, బయో విద్యుత్ రంగాలలో 80 గిగావాట్ల విద్యుత్‌ను తక్కువ ధరకు తీసుకునే విధంగా అగ్రిమెంట్ తీసుకుంటున్నామన్నారు. సూర్యఘర్ కింద పేదలకు సోలార్ విద్యుత్ యూనిట్లు అందిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీ, బీసీలకు అదనంగా 50వేలు అదనంగా సబ్సిడీ అందిస్తున్నామన్నారు. రైతులు పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.



## మన్యం గిరిజన గ్రామాల్లో రూ.105 కోట్లతో రోడ్లు

- డోలీ రహిత రహదారులే ప్రభుత్వ లక్ష్యం
- ఆశ్రమ పాఠశాలలకు మౌలిక సౌకర్యాలు
- టాయిలెట్స్, ఆర్వో ప్లాంట్లకు రూ.37.51 కోట్లు
- ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం
- గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి(చైతన్యరథం): గిరిజన ఆశ్రమ పాఠశాలల అభి వృద్ధికి పార్వతీపురం జిల్లాకు రూ.4.35 కోట్లు కేటాయించినట్లు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మన్యం జిల్లాలో డోలీ రహిత రహదారులకు మొత్తం 275 రోడ్ల పనులు రూ.104.62 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల లేమి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని, పార్వతీపురం జిల్లాకు రూ.105 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ రహదారులు పూర్తికావడం ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులువవు తుందని పేర్కొన్నారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూ.1300 కోట్లు కేటాయించి పనులు చేపట్టామని గుర్తు చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల్లో టాయిలెట్స్, బాత్ రూమ్‌లు, ఆర్వో ప్లాంట్లు, మెస్సుల అభివృద్ధి కోసం పార్వతీపురం జిల్లాకు రూ.4.35 కోట్లు, రాష్ట్రవ్యాప్తంగా రూ.37.51 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. సాలూరు నియోజకవర్గానికి మాత్రమే 75 బాత్‌రూాల నిర్మాణానికి రూ.75 లక్షలు, 3 ఆర్వో ప్లాంట్లకు రూ.11.50 లక్షలు, 3 మెస్సుల నిర్మాణానికి రూ.6.60 లక్షలు కలిపి మొత్తం రూ.93 లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. డోలీ రహిత రోడ్ల నిర్మాణానికి జిల్లా వ్యాప్తంగా 275 పనులు, మొత్తం రూ.104.62 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో మండలాల వారీగా సాలూరులో 7 రహదారులు రూ.8.40 కోట్లు, మక్కువ మండలంలో 2 రహదారులకు రూ.4 కోట్లు, పాచిపెంట మండలంలో 11 రహదారుల నిర్మాణానికి రూ.11.12 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు న్యాయం



- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలకొల్లు(చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలోనే రైతులు ఆనందంగా ఉన్నారని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం యలమంచిలి మండలం గుంపర్రు, ఎలమంచిలి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. గుంపర్రులో 24.20 లక్షలతో వల్లూరు మీడియం డ్రైన్‌పై ఇన్ లేట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. యలమంచిలి గ్రామంలో రూ.80 లక్షలతో యలమంచిలి -కాజ ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణ పనులకు, ఐదు లక్షలతో పుంతలో ముసలమ్మ ఆలయం వద్ద తాగునీటి చెరువుకు ప్రహరీ గోడ నిర్మాణం, మరో ఐదు లక్షలతో మండల పరిషత్తు కార్యాలయం వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ గుంపర్రులో మీడియం డ్రైన్‌పై నిర్మాణ పనులు చేపట్టడం వల్ల 600 ఎకరాల ముంపు సమస్య శాశ్వతంగా తీరుతుందని గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. రైతులకు అవసర మైన రూ.42 లక్షలతో, రూ.25 లక్షలతో పుంత రహదారుల గ్రావెల్ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. యలమంచిలిలో చేపట్టనున్న అభివృద్ధి పనులను వివరించారు. అభివృద్ధిలో యల మంచిలి మండలాన్ని అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధి పనులకు కోట్ల నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. గోదావరి ఏటిగట్టు పటిష్టతకు సంబంధించి రూ.18 కోట్లతో కంచు స్థలం పాలెం నుంచి బాడవ వరకు అభివృద్ధి చేస్తున్నామని ఇప్పటికే రూ.9 కోట్ల విలువైన పనులు పూర్తికాగా మరో రూ.9 కోట్లతో పనులు జరగాల్సి ఉందన్నారు. మరో రూ.4 కోట్లతో ఏటిగట్టు పొడ వునా గ్రావెల్ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గత వైసీపీ ఐదేళ్లలో గోదావరి ఏటిగట్టుకు రూపాయి ఖర్చు, తట్ట మట్టి పని నోచుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరులో కలాం ఇంటర్నేషనల్ స్కూల్

- వక్ఫ్‌బోర్డు స్థలంలో నిర్మాణానికి భూమిపూజ
- మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగూరు నారాయణ
- 1000 మంది విద్యార్థులకు ఉచిత విద్యకు ఏర్పాట్లు



నెల్లూరు(చైతన్యరథం): మంత్రి నారాయణ చొరవతో పేద విద్యార్థుల కోసం నెల్లూరులో ఇంటర్నే షనల్ స్కూల్ ఏర్పాటు అయింది. వక్ఫ్ బోర్డ్ స్థలంలో 5ఎకరాల్లో అబ్దుల్ కలాం ఇంట ర్నేషనల్ స్కూల్‌కు ఆదివారం ఆయన భూమిపూజ చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర‌రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర‌రెడ్డి, మంత్రి నారాయణ కుమార్తె షరణి, ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. 1000మంది పేద విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉచిత విద్య అందిం చేలా ఏర్పాట్లు చేశారు. భూమి పూజ కార్యక్రమానికి మైనారిటీలు, టీడీపీ నాయకులు భారీగా హాజర య్యారు. అనంతరం పేద పిల్లల ఉన్నత చదువుకోసం పాటుపడుతున్న మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. థాంక్యూ నారాయణ సార్ అంటూ ప్ల కార్డులు ప్రదర్శించారు.

### పేద పిల్లల భవిష్యత్తుకు కృషి: మంత్రి నారాయణ

ఎన్నికల సమయంలో 84వేల ఇళ్లకు వెళ్లాను. చాలామంది పేదవాళ్ల కష్టాలు చూశాను. పేద పిల్లలకు మంచి భవిష్యత్తు ఇస్తానని మాట ఇచ్చాను. అధికారంలోకి రాగానే వీఆర్సీ స్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసి మంత్రి లోకేష్‌తో ప్రారం భోత్సవం చేయించాం. వక్ఫ్ స్థలంలో శంకు స్థాపన చేసిన స్కూల్ ను రూ.20 కోట్లతో నిర్మించేందుకు రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ముందుకొచ్చారు. నెల్లూరు సిటీతో పాటు రూరల్ నియోజ కవర్గ అభివృద్ధిలో భాగస్వామిన వుతాను. పేదరికం అంటే ఎలా ఉంటుందో అనుభవించిన నాకు తెలుసు. అందుకే పేద పిల్లల ఉన్నత విద్యకు తన వంతుగా కృషిచేస్తానని స్పష్టం చేశారు.

# మారిషస్‌లో తెలుగు భాషాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

- భాష, వారసత్వం, సంస్కృతి వల్లే మన సంబంధాలు బలోపేతం
- ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్



గుంటూరు (చైతన్యరథం): మారిషస్‌లో తెలుగు సాహిత్యం, భాషను ప్రోత్సహించడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తెలిపారు. చంద్రబాబు మారిషస్ వచ్చినపుడు దేశంలో విద్య, తెలుగు సంస్కృతి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తోన్న సీఎం చంద్రబాబుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల్లో తెలుగు మాట్లాడేవారు ఉన్నారంటే అతిశయోక్తి కాదన్నారు. మహాసభలు భాష, నాగరికతను మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. గుంటూరులో జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆదివారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధరమ్ బీర్ గోకుల్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, మారిషస్లో లో కూడా అంతే ప్రాముఖ్యం ఉందన్నార. అక్కడి ప్రజలు కూడా ఎంతో వైభవంగా ఉగాదిని నిర్వహించుకుంటారు. ఈ పండగనాడు మారిషస్లో సెలవు దినం. పలు నాగరికతల మధ్య విభిన్న క్యాలెండర్లు ఉండవచ్చు గానీ, ప్రాథమిక సూత్రం మారదు. కొత్త ఆరంభాలను నిరంతరం దూరదృష్టితో మలచడం మన సమష్టి బాధ్యత. ఈ మహాసభ నిర్వహణ ఆంధ్ర సారస్వత పరిషత్తు దూరదృష్టికి నిదర్శనం. మీరు తెలుగు భాష, సంస్కృతిని ప్రాంతీయ వారసత్వాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిపారు. తెలుగు.. భారత్‌లో మూడో అత్యధిక మంది మాట్లాడే భాషగా ఉంది. తెలుగు భాష, సంస్కృతి ప్రవాసుల అంతర్భాగంలో ఉంది. ఇది రెండు దేశాలను కలిపే శాశ్వతమైన ప్రజా సాంస్కృతిక బంధాలను తెలుపుతుంది.

ఈ మహాసభ తెలుగు ప్రవాసులు గుర్తింపును తెలియజేస్తోంది. ఇది ఖండాల మధ్య అనుసంధాన్ని పెంపొందిస్తోంది. ఈ మహాసభల్లో జరిగిన చర్చల ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు గుర్తింపును బలపరుస్తాయి. అర్థవంతమైన తోడ్పటు అందిస్తాయన్నారు. భారత్, మారిషస్‌ల మధ్య సంబంధం ఉమ్మడి చరిత్ర, విలువలతో నిండి ఉంది. తమ పూర్వీకులు భారత పుణ్యభూమి నుంచి వచ్చి భాషలను పరిరక్షంచారు. సంప్రదాయాలను కాపాడి తరతరాల పాటు వాటిని కొనసాగించారు. 2025 మార్చిలో భారత ప్రధాని మోదీ మారిషస్‌ను సందర్శించడం. ఆ తర్వాత మా దేశ ప్రధాని భారత్‌ను సందర్శించడంతో మా భాగస్వామ్యం ఎంతో పురోగతి సాధించింది. అధికారక రాజనీతికి మించి ఇరుదేశాల మధ్య సంబంధాలను నిలబెట్టేది ప్రజల అనుబంధమే. భాష, వారసత్వం, సంస్కృతి ఇరుదేశాల సంబంధాలను కలుపుతున్నాయని ఆయన అన్నారు.

**తెలుగుపై ప్రభావం..**

ఇంగ్లీష్ భాష ఎక్కువగా వినియోగించడంతో తెలుగు వంటి ప్రాచీన భాషపై ప్రతికూల ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచంలో సగానికి పైగా భాషలు అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పూర్వికుల నుంచి వచ్చిన మాతృభాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి విధిగా తీసుకోవాలని సూచించారు. చారిత్రాత్మక, విశిష్టమైన మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు జిల్లాలో జరపడం అభినందనీయమని తెలిపారు. ఈ మహాసభల్లో తనకు ప్రసంగించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

**ఆర్థిక అభివృద్ధిలో కీలకమార్పు..**

'మారిషస్ దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలకమార్పు తీసుకురావడంలో తెలుగు సమాజం ఎంతో పాటుపడుతోంది. మారిషస్‌లో తెలుగు భాషను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ భాషగా గుర్తించి విద్యాలయాల్లో బోధిస్తున్నాం. నవంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మారిషస్‌లో సాంస్కృతిక వేడుకగా నిర్వహించుకుంటారు. తెలుగు భాష విద్య సంస్కృతిని కాపాడటంలో మారిషస్ తెలుగు మహాసభ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన 108 అడుగుల వేంకటేశ్వరస్వామి విగ్రహంతో ఆలయం మారిషస్‌లో ఉంది. మహత్తరమైన వేంకటేశ్వరస్వామి విగ్రహం ఆధ్యాత్మిక, భౌగోళికంగా, భిన్న ఖండాల భక్తులను ఏకం చేస్తోందని ధరమ్ బీర్ గోకుల్ అన్నారు.

ఈ సందర్భంగా ధరమ్ బీర్ గోకుల్‌కు ఆంధ్ర సారస్వత పరిషత్ భారతమిత్ర అవార్డు ప్రకటించింది. మారిషస్ అధ్యక్షుడికి ఉత్తరాఖండ్ ఆదిశంకరాచార్య పీఠం ఉత్తరాధికారి, గజల్ శ్రీనివాస్ అవార్డు అందించారు.

---

ఏపీ విమానయాన రంగంలో

## చరిత్రాత్మక ఘట్టం

**- మంత్రి అచ్చెన్నాయుడు**




అమరావతి (చైతన్యరథం): భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం ల్యాండ్ కావటంతో ఏపీ విమానయాన రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం నమోదయిందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారకులైన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. భోగాపురం ద్వారా పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈ ప్రాజెక్ట్ సాకారం కావటంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి వెలకట్టలేనిది, దూరదృష్టితో ముందుకు నడిపిన సీఎంకు అభినందనలు. ప్రాజెక్టు పురోగతికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక పాత్ర పోషించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఉత్తరాంధ్రను ఆర్థిక శక్తికేంద్రంగా మార్చేందుకు కృషి కొనసాగుతోంది. ప్రజల ఆశయాలకు న్యాయం చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు.

---

## ఉత్తరాంధ్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



అమరావతి (చైతన్యరథం): భోగాపురం విమానాశ్రయంపై జగన్ రెడ్డి తన ద్వంద్వ వైఖరిని వీడాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుర్ర లేనివాళ్లే భోగాపురం ఎయిర్పోర్ట్ కడతారని గతంలో వ్యాఖ్యానించిన జగన్మోహన్ రెడ్డి ముందుగా ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం చంద్రబాబు విమానాశ్రయానికి శంకుస్థాపన చేస్తే వైసీపీ ఐదేళ్ల పాలనలో పనులను ఎక్కడికక్కడ నిలిపేశారని ధ్వజమెత్తారు.

---

## తెలుగు ప్రజలు శ్రేయస్సు మరొకరు కోరుకోవాలి

- బీఆర్ఎస్ నేతల రెచ్చగొట్టే ప్రయత్నం సరికాదు
- మిగులు జలాల విషయంలో వారి వ్యాఖ్యలు సిగ్గుచేటు
- అందుకే ప్రజలు ఓడించి వారికి బుద్ధి చెప్పారు
- అనుమతులు లేకుండానే తెలంగాణలో ప్రాజెక్టులు
- మేం అనుమతులతోనే బనకచర్ల నిర్మించుకుంటాం
- వృథా జలాలు వాడుకుంటామంటే అభ్యంతమెందుకు?
- ఆల్మట్టి ఎత్తు పెంపు ప్రయత్నాలను ఉమ్మడిగా అడ్డుకోవాలి
- జలాల సమస్యను సయోధ్యతో పరిష్కరించుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు(చైతన్యరథం): రాష్ట్రం విడిపోయినా ఏపీ, తెలంగాణ ప్రజలం అన్నదమ్ముల్లా కొనసాగుతున్నాం. బీఆర్ఎస్ ఆంధ్రా వాళ్లు దోచుకుంటున్నారని సెంటిమెంట్ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాదికి 2 వేల నుంచి 3 వేల టీఎంసీల గోదావరి జిలాలు సముద్రంలో కలిసి పోతున్నాయి. 200 టీఎంసీల సామర్థ్యంతో బనకచర్ల ప్రాజెక్టుకు ప్రతిపాదనలు పెడితే బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఏపీ ఒక్క బొట్టు నీటిని వాడుకున్నా సహించబోమని హరీష్‌రావు మాట్లాడారు..పాకిస్థాన్ వాళ్లయినా నీళ్లు తాగి బతకాలని కోరు కుంటాం.. శత్రు దేశమని నీళ్లు లేక చావాలని కోరుకోం. గతంలో తిరుపతిలో రోజా ఇంటికి భోజనానికి వెళ్లిన కేసీఆర్ ఏమని మాట్లాడారని ప్రశ్నించారు. తాను, తన సోదరుడు జగన్‌రెడ్డి కలిసి మిగులు జలాలు తెచ్చి రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని స్టేట్‌మెంట్లు ఇచ్చారు.. తన స్నేహితుడు కేసీఆర్ చెప్పిన ఈ మాటలు హరీష్‌రావుకు గుర్తుచేస్తున్నాం. తెలంగాణలో ఏ పార్టీ నుంచి సీఎంలు ఎన్నికైనా వాళ్లు టీడీపీలో పనిచేసిన వాళ్లే ఉంటారు. బీఆర్ఎస్ నాయకుల స్టేట్‌మెంట్లకు కౌంటర్‌గా ఏపీ ప్రజలు నీళ్లు వాడుకోకూడదని సీఎం రేవంత్‌రెడ్డి అనరని ఆశిస్తున్నాం. తెలంగాణకు వచ్చే నీటిని మేం డైవర్షన్ చేసుకుంటే అభ్యంతరం చెప్పినా అంగీకరిస్తాం.. వృథాగా పోయే నీళ్ల విషయంలో వివాదం అవసరమా? అని ప్రశ్నించారు. అనుమతులు లేకుండానే తెలంగా ణలో పలు ప్రాజెక్టులు నిర్మించారు.. మేం అనుమతులతోనే బనక చర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటామని తెలిపారు. 2 వేల నుంచి 3 వేల టీఎంసీలు సముద్రంలో కలిసిపోతుంటే.. వాటిలో కొన్ని వాడుకుంటామంటే వారికి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. మనమందరం తెలుగు ప్రజలం..మనలో మనకు ఒకరిపై ఒకరికి ద్వేషమెందుకు? ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రులు ఢిల్లీలోనో, హైదరాబాద్‌లోనో, అమరావతిలోనూ కూర్చుని వృథాగా పోయే నీటిని ఎలా వాడుకోవాలో చర్చించాలి. కర్ణాటకలో ఆల్మట్టి డ్యాం ప్రాజెక్టు ఎత్తు పెంచే ప్రయత్నాలను ముందు అడ్డుకోవాలి. ఆల్మట్టి ఎత్తు పెంచితే రెండు రాష్ట్రాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది.. దానిపై పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలుగు ప్రజలు ఒకరి శ్రేయస్సు మరొకరు కోరుకోవాలి. జలాల సమస్యను ఇరు రాష్ట్రాలు సయోధ్యతో పరిష్కరించుకోవాలని కోరారు.




# నక్కపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**54 మందికి రూ.29 లక్షల, 90 వేల 593 రూపాయల చెక్కులు అందజేసిన హెూం మంత్రి అనిత, 76 మంది టిడిపి కార్యకర్తలను సత్కరించిన మంత్రి, అడ్డురోడ్డు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**

అనకాపల్లి, (చైతన్యరథం): నక్కపల్లి మండలంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హెూం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 54 మందికి సుమారు రూ. 29 లక్షల, 90 వేల 593 రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం నక్కపల్లిలోని హెూం మంత్రి అనిత నివాసం వద్ద నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 76 మంది కార్యకర్తలను మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, అడ్డరోడ్ జంక్షన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 16 నెలలుగా ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రేపు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్ పాయకరావుపేట నియోజకవర్గానికి రానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే రేపు ఉచితంగా 2600 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు.

## వైసీపీ పాపం.. రాష్ట్ర ప్రజలకు శాపం : ఎంపీ శ్రీ భరత్

టీడీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి పవర్ మిగులుగా ఉన్నా గత వైసీపీ సద్వినియోగం చేసుకోలేకపోయిందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీ భరత్ విమర్శించారు. ఆదివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ట్రూ అప్ చార్జీల పేరుతో 9సార్లు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేసిందని విద్యుత్ చార్జీలు పెంచేది లేదని 2024 ఎన్నికల ముందు హామీ ఇచ్చాము...ట్రూ డౌన్ చార్జీలను తీసుకొచ్చి ప్రతి ఒక్కరికీ 13 పైసలు మిగిలేలా చేశాము.. పునరుత్పాదక ఇంధన విద్యుత్ అభివృద్ధి చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాము....వైసిపి హయాంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు రాకుండా ఆగిపోయాయి..మళ్లీ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నాము ..గూగుల్ డేటా సెంటర్ కు కూడా అత్యధికంగా పునరుత్పాదక ఇంధన విద్యుత్ నే ఉపయోగిస్తాము...20 నుంచి 30 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తిని 2024 - 29 మధ్య తీసుకువస్తాము..... భోగాపురం ఎయిర్ పోర్ట్ గురించిఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ ప్రతిపక్షలు చేసిన వ్యాఖ్యలపై ఖండన..

మా వల్లే భోగాపురం ఎయర్ పోర్ట్ వచ్చిందని వైసిపి చెప్పుకోవడం హాస్యాస్పదం...2017 లో భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణానికి టెక్నికల్ బిడ్ పిలిచాము...దాన్ని జి.ఎం.ఆర్ దక్కించుకుంది..భోగాపురం లో 4 వేల ఎకరాలు సేకరించాలనుకున్నాము....వైసిపి అధికారంలోకి వచ్చాక భోగాపురం ఎయిర్ పోర్ట్ ను జిఎంఆర్ కు కాకుండా వేరొకరికి అప్పగించాలని చూసింది...పనులు ఏమాత్రం చేయనివ్వకుండా భోగాపురం ఎయిర్ పోర్ట్ కు రెండోసారి వైసిపి ఫౌండేషన్ స్టోన్ వేసింది, విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ఈగలు తోలుకుంటుందని 2019 ముందుకు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నది వైసిపి వారు కాదా....?విశాఖకు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో భోగాపురం ఎయిర్పోర్ట్ ఎందుకు అని నిరుత్సాహంగా మాట్లాడింది వైసిపి కాదా...?కోర్టుకు వెళ్లి ఆపుతామని చెప్పిన వైసిపి నేతలకు హూందాతనం ఎక్కడ...?ఎయిర్ పోర్టు నిర్మాణం ఇప్పటికే ఐదేళ్లు ఆలస్యమైంది...మరో ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయి....లిలిలితెలంగాణాలో గీతం క్యాంపస్ వి

తెలంగాణలో గీతం క్యాంపస్ 2009లో ప్రారంభించాము...

అప్పటినుంచి ఇప్పటిదాకా విద్యుత్ బిల్లుల బకాయి అనేదే లేదు....అయితే ఈ బిల్లు ఎక్కడి నుంచి వచ్చింది అనేది వివరణ ఇస్తున్నాను....మా యూనివర్సిటీ క్యాంపస్ కు ఆనుకుని ఫెర్రో అల్లాయిస్ కంపెనీని మా బంధువులు నడిపేవారు..2008 లో పవర్ షార్టేజీ కారణంగా అది షట్ డౌన్ అయ్యిపోయింది....ఆ బకాయి మాకు ఎలా వేస్తారు....అది యూనివర్సిటీకి ఎలా సంబంధం అవుతుంది....యూనివర్సిటీ అనేది విద్యార్థులు కట్టే ఫీజుల పై ఆధారపడి నడుస్తోందన్నారు.

## విద్యుత్‌పై చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం



పాణ్యం, (చైతన్యరథం): ఓర్వకల్లు మండల కేంద్రంలో మీడియా సమావేశంలో నంద్యాల జిల్లా అధ్యక్షరాలు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ చార్యుల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారు. ఆయన సారథ్యంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్నాలను పొందుతుందన్నారు, ఆర్థిక పరిస్థితులు సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇవన్నీ హామలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరువులు తీస్తుందన్నారు. గడచిన ఐదేళ్ల లో జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనుచితి ఆర్థిక ఒత్తిడి గందరగోళం అంటూవి ఎదుర్కొంది విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం అలాంటి రంగాన్ని మూర?పు నిర్ణయాలతో అప్పుల పాలు చేశారన్నారు 2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు జగన్ రెడ్డి తన ప్రమాణస్వీకారం రోజున విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గిచేస్తానని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ అధికారంలో ఉన్న తన ఐదేళ్ల అరచక పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 30 2000 కోట్ల భారం ప్రజలపై మోపాడు కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారు ఇలాంటి మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ కొనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు.



కురుకుట్టి పంచాయతీ పరిధిలోని పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు కుటుంబాలతో సహా భారీ సంఖ్యలో పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పార్టీ కండువాలు వేసి వారికి స్వాగతం పలికారు

# విద్యుత్ చార్జీలపై సీఎం నిర్ణయం అమోఘం




విశాఖపట్టణం, (చైతన్యరథం): ట్రూ అప్ చార్జీల భారం వినియోగదారుల పై పడకుండా కూటమి ప్రభుత్వం భరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిర్ణయం తీసుకోవడంపై ప్రభుత్వ విప్ గణబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రజలపై భారం తగ్గించిన ఎన్డీఏ ప్రభుత్వం అని ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించిందని అన్నారు. విద్యుత్ రంగం రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవనంతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగమని స్పష్టం చేశారు ,గత పాలనలో తీసుకున్న అవివేకపూరిత నిర్ణయాల వల్ల రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ తీవ్ర అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడిలోకి వెళ్లిందని విమర్శించారు. 1999లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో విద్యుత్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత నారా చంద్రబాబు కే దక్కుతుందని గుర్తుచేశారు. ఆ సమయంలోనే రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసి, విద్యుత్ రంగాన్ని వ్యవస్థీకరించారని తెలిపారు. పవర్ కట్ స్టేట్ కాదు పవర్ సర్ప్లస్ స్టేట్ తెలుగుదేశం ఎన్డిఏ భాగస్వామ్య ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎప్పుడూ పవర్ కట్ స్టేట్‌గా కాకుండా పవర్ సర్ప్లస్ రాష్ట్రంగా కొనసాగిందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన సంస్కరణలు తీసుకురావడమే ఇందుకు కారణమన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ వ్యవస్థ తీవ్ర గందరగోళానికి లోనైందని విమర్శించారు. ప్రమాణ స్వీకారం రోజే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ప్రకటించినప్పటికీ, ఐదేళ్లలో తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచారని ఆరోపించారు. ఈ కాలంలో విద్యుత్ శాఖపై దాదాపు రూ. 32 వేల కోట్ల అప్పులు మిగిల్చి, ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై మోపారని అన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి, కమిషన్ల కక్కుర్తి కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీల భారం ప్రభుత్వమే భారం 2019ఉ24 కాలానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రభుత్వానికి రూ.4,498 కోట్ల ట్రూ అప్ ఛార్జీల వసూలుకు అనుమతి ఇవ్వాలని లేఖ రాసిందని తెలిపారు. అయితే ప్రజలపై భారం వేయకుండా, ఆ మొత్తాన్ని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దీంతో ఇకపై ట్రూ అప్ ఛార్జీలు ప్రజలపై పడవని స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో ఖర్చు తగ్గింపు గత పాలనలో యూనిట్‌కు రూ. 5.19కు విద్యుత్ కొనుగోలు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం అదే విద్యుత్‌ను రూ. 4.70కే కొనుగోలు చేస్తోందని వెల్లడించారు. అక్వా రైతులకు గతంలో యూనిట్‌కు రూ. 3.50 వసూలు చేయగా, ఇప్పుడు రూ. 1.50 తగ్గింపు చేసినట్లు తెలిపారు. పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి రెన్యూవబుల్ ఎనర్జీపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని తెలిపారు. సోలార్, పవన విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తుఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు , బీసీ వర్గాలకు రూ. 20,000 సబ్సిడీతో సోలార్ యూనిట్లు అందించే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.



ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం నేల వంక పంచాయతీలో ఈరోజు వైసీపీ నుండి టిడిపిలోకి సర్పంచు, అనుచరగా గణం 80 కుటుంబాలు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అశోక్ బాబు సమక్షంలో చేరికలు జరిగాయి. మండల పార్టీ అధ్యక్షులు పొందల కృష్ణారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు చంద్రమండలంలో ఉన్నా తపనంతా రాష్ట్రం కోసమే

## వైసీపీ నేతలకు కాకినాడ జిల్లా టీడీపీ ఇన్చార్జి జ్యోతుల నవీన్ కుమార్ చురకలు

కాకినాడ, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడున్నా, చివరకు అంతరిక్షంలో ఉన్నా సరే.. రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోసమే నిరంతరం ఆలోచిస్తారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఆదివారం కాకినాడ నగరంలోని శశికాంత్ నగర్ నవీన్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల మాజీ మంత్రి కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు. గత 18 నెలల పాలనలో ప్రభుత్వం రూ. 2.35 లక్షల కోట్లు అప్పు చేసిందని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ విదేశాలకు పారిపోయారని కన్నబాబు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికే వైసీపీ నేతలు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పులను ఏ అభివృద్ధి కోసం ఖర్చు చేశారో కన్నబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తంలో అప్పులు తెచ్చినా పోలవరం గానీ, అమరావతి గానీ ఒక్క శాతం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. దేశంలోనే తొలిసారిగా విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత ప్రస్తుత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.వైసీపీకి ఉన్న 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు కాకుండా, బయట ఉండి విమర్శలు చేయడం వారి బాధ్యారాహిత్యానికి నిదర్శనమని నవీన్ కుమార్ దుయ్యబట్టారు. జగనన్న కాలనీలు, సెంటు పట్టాల పేరుతో వేల కోట్లు, మద్యం తాకట్టు పెట్టి రూ. 3 వేల కోట్లు గత పాలకులు దోచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ.. గత 11 ఏళ్లుగా బెయిలుపై తిరుగుతున్న మాజీ సీఎం జగన్, అబద్ధాలనే ఆయుధంగా వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైసీపీ నేతలు, నేడు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో టీడీపీ నేతలు తూము కుమార్, కలిదిండి సుబ్బరాజు, కోర్పు సాయి తేజ, తిరగటి పండు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాక శివకేశవ ఆలయంలో ధనుర్మాస పూజలు

## పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, (చైతన్యరథం): కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 4: జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 16వ తేదీ నుండి జనవరి 13 భోగి పండగ వేద పండితులు కామేశ్వర శర్మ, నాగేశ్వర శర్మ, దత్తు శర్మ ఆధ్వర్యంలో శ్రీవారికి ధనుర్మాస పూజలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, యాగశాలలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి పూజలు, నారాయణ యాగం, గ్రామోత్సవం తదితర సేవలు సేవలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధనుర్మాస పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణులు, పూజారులు శ్రీవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ధనుర్మాసం అంటే శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశించినప్పుడు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ధనుర్మాసం డిసెంబర్ 16, 2025 నుంచి జనవరి 14, 2026 వరకు ఉంటుంది అని ఈ నెల రోజులు ఇర్రిపాక శివ కేశవుల క్షత్రంలో ప్రత్యేక పూజలు నారాయణ యాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ధనుర్మాసం ఎంతో విశిష్టత కలిగిందనిఈ మాసంలో శ్రీమహావిష్ణువును మధుసూదనుడు పేరుతో పూజిస్తారు.ధనుర్మాసంలో తిరుప్పావై పారాయణం, గోదా కళ్యాణం, తులసి పూజలు చేస్తారు. ఈ మాసంలో విష్ణు ఆలయాల్లో విశేష పూజలు జరుగుతాయిధనుర్మాసంలో చేసే పూజలు, వ్రతాలు సకల శుభాలను కలుగజేస్తాయని భక్తుల నమ్మకం. అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన వెంట జ్యోతుల వీరభద్రరావు, మండపాక అప్పన్న దొర, అడపా నానాజీ, సుర్ల అప్పారావు, రఘురామరాజు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# చార్జీలను నియంత్రించడం సీఎం చంద్రబాబుకే సాధ్యం

నెల్లూరు, (చైతన్యరథం): గత ప్రభుతం ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల 116 కోట్లు భారం మోపితే కూటమి ప్రభుత్వం యూనిట్ కు 13 పైసలు విద్యుత్ చార్జీలు తగ్గించిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని వీపీఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆమె ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశారు. 22వ విడత ఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో 34 మందికి 17 లక్షల రూపాయల 25 వేల రూపాయలు, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పుడు 13 మందికి దాదాపు 8 లక్షల 60 వేల రూపాయల విలువైన చెక్కులు అందచేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో 74 మందికి దాదాపు 1 కోటి 25 లక్షల రూపాయలు. కోవూరు నియోజకవర్గంలో 571 మంది అనారోగ్య బాధితులకు 6 కోట్ల 20 లక్షల 53 వేలు వేల అందించినట్టు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్టంలో మిగులు విద్యుత్ వుందన్నారు. విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని ప్రగల్భాలు పలికి ట్రూ ఆప్ పేరిట గత ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట ప్రజల నడ్డి విరిచారన్నారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందనన్నారు. 4 వేల 498 కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కీలక నిర్ణయం తీసుకున్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం లక్షలాది మందికి ప్రాణభిక్ష పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కొడవలూరు మండల టీడీపీ అధ్యక్షులు నాపై వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి, కోవూరు, విడవలూరు, ఇందుకూరు పేట మండలాల టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏటూరి శ్రీహరి శ్రీహరి రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రాష్ట చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, యల్లాయపాలెం, గుండాలంపాలెం సొసైటీల అధ్యక్షులు ఏకొల్లు వంశీధర్ రెడ్డి, బద్వేలు వినీల్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ రైతు సంఘ నాయకులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సైకో చేష్టలపై కోపోద్రిక్తులైన 108 సిబ్బంది






వైసీపీ మూర్ఖత్వపు ప్రచారం పట్ల 108 ఉద్యోగులు రగిలిపోయారు. ఏలూరు, కడప, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో రోడ్డెక్కారు. వైసీపీ నేతలను నిలదీశారు.




# ఆక్వా రైతులకు విద్యుత్ భారం తగ్గించడంపై హర్షం

## మీడియా సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం, (చైతన్యరథం): విద్యుత్ ధరలను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల వెల్లడించారు. ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఆక్వా రైతులకు యూనిట్ ఛార్జీ రూ. 3. 50ల నుండి రూ. 1. 50లకు తగ్గించడం హర్షనీయంగత ఐదేళ్ల వైసీపీ హయాంలో విద్యుత్ ధరలను జగన్ ఓ ఆదాయ వనరుగా మార్చుకున్నారన్నారు. ప్రజలపై నెత్తిన మోయలేని భారాన్ని వేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు భరించలేక కొంత మంది రైతులు ఆక్వా క్రాప్ హాలిడేని ప్రకటించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని మెరుగుపరుస్తున్నామని వివరించారు. ట్రూ అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ నిర్ణయంతో గృహ వినియోగదారులపై అదనపు విద్యుత్ భారం పడకుండా చర్యలు తీసుకున్నాంమన్నారు, మీడియా సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్ తదితరులు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యతోనే మంచి భవిష్యత్తు : మంత్రి నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): మెరుగైన విద్య అందితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని మంత్రి నారాయణ అన్నారు. బలిజసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాపు భవన్‌లో బలిజ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు కార్యక్రమం జరిగింది. దీనికి మంత్రి నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మంత్రి నారాయణ, తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదో తరగతి , ఇంటర్ మీడియట్ లో ప్రతిభ కనబరిచిన బలిజ విద్యార్థులకు వారిద్దరూ పురస్కారాలు, నగదు బహుమతి అందజేశారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏడేళ్ల నుంచి ప్రతిభాపురస్కారాలు అందిస్తున్న బలిజ సేవా సమితికి అభినందనలు తెలిపారు. సేవాకార్యక్రమాల్లో తులసి సీడ్స్ యాజమాన్యం సేవలు అభినందనీయం అన్నారు. సరైన విద్య అందితే ప్రతీ ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు చదువే ఈ స్థాయిని ఇచ్చిందని మంత్రి వెల్లడించారు. చదువుకోవటం వల్లే తనపై తనకు నమ్మకం కలిగిందన్నారు. ఈ స్థాయికి రావడానికి, విద్యాసంస్థలు నెలకొల్పడానికి దోహద పడిందన్నారు. తనను ఎమ్మెల్యేగా నన్ను 72 వేల పై చిలుకు మెజారిటీతో గెలిపించిన ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షమంతో ప్రజల ఋణం తీర్చుకుంటానన్నారు. పేదపిల్లలకు విద్యని ఆస్తిగా ఇవ్వాలన్నదే తన సంకల్పం అన్నారు.. ఇప్పటికే వీఆర్సీనీ అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. 200 కోట్లతో మరో 14 స్కూల్స్ ని విఆర్సీకి మించి సిద్దం చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో మరో ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామనీ వివరించారు. కాపు భవన్ నిర్మాణం బలిజలు ఎప్పటి నుంచో ఉన్న కల అని.. 2014 లో రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో కాపు భవన్ ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. తన వొంతుగా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించానని మంత్రి స్పష్టం చేశారు. అదనపు అంతస్తుకు తాజాగా మరో కోటి రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. తులసి రామచంద్ర ప్రభు మాట్లాడారు బలిజ సేవాసమితి మంచి కార్యక్రమం చేపట్టిందన్నారు. విద్యార్థుల్లో అణుబాంబు కంటే ఎక్కువ శక్తీ సామర్థ్యాలు ఉంటాయన్నారు. క్రమశిక్షణతో సరైన ఆలోచనతో ముందుకెళితే అనుకున్నది సాధిస్తారని వ్యాఖ్యానించారు. అందుకు మంత్రి నారాయణ నిలువెత్తు నిదర్శనం అన్నారు. కాపు నేతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు

## ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు




గుంటూరు, (చైతన్యరథం): విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి (నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని ముర?పు నిర్ణయాలతో అప్పులపాల పాలు చేశారు. తాజాగా 2019-2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది. కానీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణలే ముఖ్య కారణం.

# స్మశానవాటిక ప్రహరీ గోడ ప్రారంభం

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరులో 10లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్మశానవాటిక ప్రహరీ గోడను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి. ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 25వ డివిజన్ అభివృద్ధికి 5 కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. 3 ఫేజ్ కరెంటు పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పండగ తరువాత 3 ఫేజ్ కరెంటు పనులను ప్రారంభిస్తామన్నారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, 25వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బైనబోయిన శేషు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాతంగి కృష్ణ, నగళ్ల రాము, బ్రహ్మ రెడ్డి, హరి నాయుడు,



కరిముల్లా, దొడ్డక రమేష్, గుంజి కృష్ణయ్య, దూడల ప్రసాద్ రావు, పిగిలం సుబ్బయ్య, గుంటగాని అశోక్, మాతంగి నరసింహులు, రాజా, సాయి, చలమయ్య, జయరాం రాజు, బాలకృష్ణ యాదవ్, యెద్దల ప్రసాద్, సురాభతిన రవీంద్ర, చెన్నకేశవ, తిరుపాల్, షబ్బీర్, మాబాషా, అబ్దుల్ సత్తార్, అంజాద్ బాషా, ఖదీర్, మణి , ఇంద్రసేనమ్మ, పర్వీన్, సునైని తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

## పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, చైతన్యరథం): ఇంటూరి నాగేశ్వరరావు చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో వైద్యులు రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి పెదకాకాని తీసుకువెళ్లి ఆపరేషన్లు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేత్రవైద్య శిబిరానికి కందుకూరు నియోజవర్గంలోని అనేక గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అంతకుముందు సందీప్ పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును సందీప్ కట్ చేశారు. వివిధ వర్గాల ప్రజలు, నాయకులు, ప్రజలు సందీప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు గారు రిబ్బన్ కట్ చేసి నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.



# తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం

## నిర్విఘ్నంగా వైకుంఠ ద్వార దర్శనాలు, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల, (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు.అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం టీటీడీ అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ ప్రణయ కలహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం కల్పించినట్లు చెప్పారు. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్య భక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించినట్లు పేర్కొన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నారని తెలియజేశారు.



# ప్రజారంజక పాలనకు చిరునామా సీఎం చంద్రబాబు

## రాజంపేట తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఒకపక్క ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఇవ్వని హామీలను సైతం అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. మరీ ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలో అనిశ్చితి, ఆర్థిక దోపిడీ, గందరగోళం ఏర్పడిందన్నారు. అంతేకాకుండా విద్యుత్ అనేది ప్రభుత్వానికి అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం, అలాంటి విద్యుత్ వ్యవస్థను జగన్ రెడ్డి తన మూర్ఖపు ఆలోచనలతో నిర్వీర్యం చేశారన్నారు. అదేవిధంగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, దాదాపు 32 వేల కోట్లు ప్రజలపై భారం మోపిన ఘనత ఒక జగన్ రెడ్డికే దక్కుతుందేనని చమర్తి విమర్శించారు. అంతేకాకుండా జగన్ రెడ్డి వైకాపా ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు యూనిట్ 3.50 వసూలు చేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ?1.50 తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు. అదే జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో విద్యుత్ 5.19లకు కోనుగోలు చేస్తే,అ దే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4.70లకే కొనుగోలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం కక్కుర్తి పడి, విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ట్రూ ఆఫ్ చార్జీలు 13 పైసలు తగ్గించామని కూడా ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్,వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు రారాజు సీఎం చంద్రబాబు

## విద్యుత్ చార్జీల తగ్గింపుపై ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల హర్షం



ఉదయగిరి, (చైతన్యరథం): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 - 19 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ, ఏపీ ఆర్ సి ఇటీవల కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. అయితే ఆచార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే తెలిపారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించారని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని, ఐదేళ్ల అరాచక పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు 3.5 రూపాయలు వసూలు చేస్తే, తమ ప్రభుత్వం దాన్ని 1.5 రూపాయలకు తగ్గించిందని చెప్పారు. అలాగే జగన్ పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం 4.70 రూపాయలకి కొనుగోలు చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో సోలార్ పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు రాయితీలు కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చెప్పారు.

# నంద్యాలలో దేవాలయాల అభివృద్ధికి కృషి కొనసాగిస్తాం: మంత్రి ఫరూక్

## ఘనంగా శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం, చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్



నంద్యాల, (చైతన్యరథం): నంద్యాల బస్టాండ్ సమీపంలో ఉన్న పురాతనమైన, ప్రముఖ గుడి శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ , న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, గౌరవ అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, రోటరీ జిల్లా మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ మూర్తి పాల్గొన్నారు.

ఆలయానికి చేరుకున్న మంత్రి ఫరూక్ ను నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ అనిల్ కుమార్ పురోహితుల వేదమంత్రాల నడుమ పూర్ణకుంభం, మేళ తాళాలతో ఆలయంలోకి తీసుకువెళ్లారు. ముందుగా మంత్రి ఫరూక్, ధర్మకర్తల మండలి, అతిధులు ఆంజనేయస్వామికి,సీతారామ స్వామికి పూజలు నిర్వహించారు. తదుపరి ప్రమాణ స్వీకార కార్యక్రమం విక్టోరియా రీడింగ్ ప్రాంగణంలో నిర్వహించారు.దేవాదాయ శాఖ నంద్యాల ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేణునాధ రెడ్డి నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు.చైర్మన్ గా నంద్యాలకు చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ వి.అనిల్ కుమార్ ప్రమాణం చేయగా, సభ్యులుగా పద్మావతి,బజరి, యం.నాగయ్య, ఎ.భారతి, ఎం.గురుబాబు, కే వెంకటలక్ష్మి, ఎన్.జంబులయ్య, జీవీ సుబ్బయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ నూతన చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని, ఇక ముందు కూడా ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక వాతావరణం పెంచడానికి కృషి చేస్తామని అన్నారు. నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం,మహానంది, యాగంటి, అహోబిలం వంటి ప్రముఖ ఆలయాలను, నవ నందులను కలుపుతూ టెంపుల్ టూరిజం సర్క్యూట్ రూపొందించి ప్రత్యేక ప్రణాళికతో నంద్యాల జిల్లాను ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో కళ్యాణమండపం నిర్మాణానికి సహకరిస్తామన్నారు.అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ పదవికి తనను, సభ్యులను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి ఫరూక్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ లకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ధర్మకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో చర్చించి మంత్రి ఫరూక్ సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామని, దేవాలయంలో కళ్యాణమండపం నిర్మాణం చేపడతామన్నారు. వెదుర్ల రామచంద్రరావు, డాక్టర్ రవి కృష్ణ లు మాట్లాడుతూ నంద్యాలలో ఫరూక్ వివిధ శాఖల మంత్రిగా గత రెండున్నర దశాబ్దాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తావించి వారి కృషిని కొనియాడారు. వివిధ ఆలయాలలో అభివృద్ధికి వారు చేసిన కృషిని ప్రస్తావించారు. వారి మార్గదర్శకంలో రానున్న కాలంలో నంద్యాల జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.



నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆశావర్కర్లుగా నియామకపత్రాలు అందజేత

## అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు, (చైతన్యరథం): రామగిరి మండలం, పేరూరు పీహెచ్‌సీ ఎంసీపల్లి సచివాలయం పరిధిలో గరిమేకలపల్లి గ్రామానికి చెందిన పూర్ణిమ, కనగానపల్లి మండలం, కనగానపల్లి పీహెచ్‌సీ, సచివాలయం పరిధిలో కనగానపల్లి గ్రామానికి చెందిన సాకే వెన్నెల గారికి,కనగానపల్లి మండలం,కనగానపల్లిపీహెచ్‌సీ తూముచర్ల సచివాలయం పరిధిలో, తూముచర్ల గ్రామానికి చెందిన బోయ సంగీతకు ఆశా వర్కర్లుగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత నియామక పత్రాలు అందజేశారు.

# అన్నదాతల ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాల హరివిల్లు



పూతలపట్టు, (చైతన్యరథం): రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాలు అందజేత చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవనంపల్లి మండలం లో రాజముద్రలతో కూడుకున్న రైతు పాస్ పుస్తకాలు అందించే కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా ఆరోజు చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రలతో కూడుకున్న పాస్ పుస్తకాలు అందిస్తామని రైతులు హామీ ఇవ్వడం జరిగింది. ఆరోజు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజముద్ర తో ఉన్న పాస్ పుస్తకాలను తీసేసి,రద్దు , తన ఫోటోతో ఉన్నటువంటి పాస్ పుస్తకాలు అందించి రైతుల మనోభావాల్ని తీవ్రంగా గాయపరిచారు. రైతులందరూ కూడా తన తాత ముత్తాతల సంపాదించినటువంటి భూమికి జగన్ మోహన్ రెడ్డి యొక్క ఫోటోతో పాస్ పుస్తకం ఏమిటి ?అని ఆరోజు ఆవేదన వ్యక్తం చేశారు! ఎంతో ఆందోళన చెందారు ఈ నాడు చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈరోజు ప్రతి రైతుకి రాజముద్రతో కూడుకున్నటువంటి రైతు పట్టాదారు పాస్ బుక్ ఇవ్వడంతో వాళ్ళ ఆనందానికి అవధులు లేదు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిషేధిత జాబితాలో వందలాది ఎకరాలు భూములు నిషేధించే జాబితా( 22ఏలో) పెట్టి రైతులని ,ప్రజల్ని వేధింపులకు గురి చేసింది, పెద్ద ఎత్తున రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడింది, ఎవరైతే తన మాట వినలేదో, స్థానికంగా ఉన్న వైసీపీ నాయకులు అప్పటి రెవిన్యూ అధికారుల అండతో, అనుభవంలోని భూములను నిషేధిత జాబితాలో పెట్టి, వాళ్లకి బ్యాంకులో లోన్లు లేకుండా, క్రయవిక్రయాలు చేరుకోకుండా అడ్డుకొని వేధింపులు గురిచేసింది. పైగా 22 జాబితా నుండి తొలగించడానికి డబ్బులు వసూలు, చేసి కోట్లాది రూపాయలు చేతులు మారింది. చంద్రబాబు నాయుడు గారి అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాబినెట్లో నిర్ణయం తీసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేనటువంటి వివాదంగా, భూములన్నిటిని ప్రభుత్వం, ప్రజల ప్రైవేట్ భూముల్ని నిషేధిత జాబితా 22 ఏ నుండి తొలగించి రైతులకు, సంపూర్ణ హక్కులు కల్పించింది. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూడా రద్దుచేసి ,ప్రజలకి మనో ధైర్యాన్ని కల్పించింది. ఈ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ రైతు నాయకులు రైతు కార్యదర్శి జైపాల్, బాబు నాయుడు, బీసీ సెల్ నాయకుడు రామచంద్ర, మోహన్ రెడ్డి, బీజేపీ నాయకులు బాలచంద్ర, పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

త్రిపురాంతకం, (చైతన్యరథం): మండలం కొత్త అన్నసముద్రం గ్రామంలో గత నెల 1వ తేదీన విద్యుత్ షాక్‌కు గురై పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య మృతి చెందారు. వీరి కుటుంబాలను ఆదుకోవాలని టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు 10 లక్షల మంజూరైన పరిహారాన్ని చెక్కు రూపంలో బాధిత కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





## తమిళనాడు, బెంగాల్‌లో రాబోయేది ఎన్డీయే సర్కారే..

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధీమా**

పుదుక్కోట: ఇండియాలో 2024, 2025లో బీజేపీ వరుస విజయాలు సొంతం చేసుకుందని, 2026లోనూ తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఎన్డీయే ప్రభుత్వం భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా పుదుక్కోటలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఈసారి తమిళనాడులోని కుటుంబ పాలనకు ముగింపు పలుకుతామని చెప్పారు. తమిళనాడులో కుటుంబ పాలనకు స్వస్తి చెప్పేందుకు సమయం ఆసన్నమైంది. మొదట కరుణానిధి, ఆ తర్వాత స్టాలిన్, ఇప్పుడు ఉదయనిధిని ముఖ్యమంత్రిని చేయాలని కలలు కంటున్నారు. ఆ కలలు నెరవేరవు: అని అమిత్‌షా అన్నారు. ప్రజాసంక్షేమం కంటే వారసత్వ రాజకీయాలకే డీఎంకే ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రాధాన్యతనిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా ఉదయనిధిని తదుపరి సీఎం చేయాలన్న తాపత్రయం మాత్రమే డీఎంకేలో కనిపిస్తోందని అన్నారు. తమిళనాడులో మహిళలకు భద్రతకు గ్యారెంటీ లేదని, శాంతిభద్రతలు లోపించాయని విమర్శించారు. దీనికి ముందు, తన పర్యటనలో భాగంగా తిరుచిరాపల్లి విమానాశ్రయానికి చేరుకున్న అమిత్‌షాకు పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్, పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అమిత్‌షా రాక కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. 2026 ఎన్నికల్లో పార్టీని పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ వ్యూహాలపై బీజేపీ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నేతలతో అమిత్‌షా సమావేశమయ్యారు.

## శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

**వెనెజువెలాపై అమెరికా దాడులు..భారత్ రియాక్షన్**

న్యూఢిల్లీ: వెనెజువెలాపై అమెరికా దాడుల విషయంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇరువర్గాలు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. వెనెజువెలాలోని భారతీయులతో కారకాస్‌లోని భారత రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపింది. వెనెజువెలాలో చోటుచేసుకున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. వెనెజువెలా ప్రజల క్షేమం, భద్రతకు అవసరమైన సపోర్ట్ అందించేందుకు భారత్ కట్టుబడి ఉంది. వెనెజువెలాలో శాంతి, స్థిరత్వం కోసం ఉభయ వర్గాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి: అని ఎంఈఏ ప్రకటనలో కోరింది. అమెరికా బలగాలు వెనెజువెలాపై శనివారం నాడు దాడులతో విరుచుకుపడ్డాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలాస్ మదురో, ఆయన భార్యను యూఎస్ డెల్టా ఫోర్స్ అదుపులోనికి తీసుకుని న్యూయార్క్ తరలించింది. అక్కడి కోర్టులో వీరు విచారణను ఎదుర్కోనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మదురో తమ కస్టడీలో ఉన్న ఫోటోలను ట్రంప్ ప్రభుత్వం విడుదల చేసింది. నార్కో-టెర్రరిజం, మాదక ద్రవ్యాల అక్రమరవాణాలో మదురో పాత్ర ఉందని అమెరికా ప్రధాన ఆరోపణగా ఉంది. వెనెజువెలాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ప్రభుత్వాన్ని అమెరికా నడుపుతుందని ట్రంప్ పేర్కొన్నారు.

## డేరా బాబాకు మళ్లీ పెరోల్

ఛండీగఢ్: ఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలుశిక్ష పడిన డేరా సచ్చా సౌద చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు ఆదివారం నాడు మరోసారి హర్యానా ప్రభుత్వం 40 రోజుల పెరోల్ మంజూరు చేసింది. హర్యానాలోని రోహ్‌తక్‌లో సునరియ జైలులో ప్రస్తుతం ఆయన శిక్ష అనుభవిస్తున్నారు. డేరాబాబా 2017 ఆగస్టులో దోషిగా నిరూపణ అయినప్పటి నుంచి పెరోల్‌పై జైలు బయటకు రావడం ఇది 15వ సారి. గత ఏడాది ఆగస్టులో కూడా ఆయనకు 40 రోజుల పెరోల్ మంజూరైంది. పదహారేళ్ల క్రితం ఒక జర్నలిస్టు హత్య కేసులోనూ డేరాబాబా, మరో ముగ్గురిని కోర్టు దోషులుగా తీర్పు చెప్పింది. కాగా, గత జనవరిలో 30 రోజులు, ఏప్రిల్‌లో 21 రోజులు, 2024 అక్టోబర్ 5న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్టోబర్ 1న 20 రోజులు, 2024 ఆగస్టులోనూ 21 రోజులు, దానికి ముందు 2022 ఫిబ్రవరిలో పంజాబ్ ఎన్నికలకు ముందు కూడా మూడు వారాలపాటు ఆయన జైలు బయటకు వచ్చారు.

### అమెరికా కనుసన్నల్లో వెనెజువెలా వ్యవహారాలు..

# భారత్‌కు ప్రయోజనం ఇదీ..

వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా అదుపులోకి తీసుకున్నాక పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే దేశ నూతన అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్ బాధ్యతలు చేపట్టారు. ఇకపై ఆ దేశ వ్యవహారాలన్నీ అమెరికా కనుసన్నల్లోనే సాగనున్నాయని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిణామాలు భారత్‌కు లాభించనున్నాయని అంటున్నారు. ఒకప్పుడు వెనెజువెలా నుంచి భారత్ భారీ స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకుని ఇక్కడి రిఫైనరీల్లో శుద్ధి చేసేది. 2020లో వెనెజువెలాపై ఆంక్షల విధింపునకు మునుపు రోజుకు సగటున 4 లక్షల బ్యారెళ్ల ముడి చమురు భారత్‌కు దిగుమతయ్యేది. ఆంక్షల దెబ్బతో ఈ దిగుమతులు చాలా వరకూ తగ్గిపోయాయి. ఇక భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్‌కు తూర్పు వెనెజువెలాలోని శాన్ క్రిస్టోబాల్ చమురు క్షేత్రంలో 40 శాతం వాటా ఉంది. వెనెజువెలా ప్రభుత్వ రంగ సంస్థ పీడీవీఎస్ఏ చేతుల్లో మిగతా 60 శాతం వాటా ఉంది. కానీ అమెరికా ఆంక్షల తరువాత అక్కడి కార్యకలాపాలు దాదాపుగా నిలిచిపోయాయి. 2014 నాటికే వెనెజువెలా ప్రభుత్వం ఓఎన్‌జీసీకి దాదాపు 1 బిలియన్ డాలర్ల మేర డివిడెండ్ చెల్లించాలి. ప్రస్తుతం ఈ బాకీ దాదాపు రెట్టింపైనట్టు సమాచారం. అయితే, వెనెజువెలా వ్యవహారాలు అమెరికా



చేతుల్లోకి వెళ్లాక భారత్‌కు బాకీలు వసూలయ్యే అవకాశం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. అంతేకాకుండా ఓఎన్‌జీసీ మళ్లీ శాన్ క్రిస్టోబాల్ ఆయిల్ ఫీల్డ్స్‌లో తన కార్యకలాపాలు ముమ్మరం చేసే అవకాశం ఉంది. శాన్ క్రిస్టోబాల్ ఆయిల్ ఫీల్డ్స్‌లో ప్రస్తుతం ముడి చమురు వెలికితీత రోజుకు సుమారు 10 వేల బ్యారెళ్లుగా ఉంది. అమెరికా ఆంక్షలు తొలగిపోతే రాబోయే రోజుల్లో చమురు వెలికితీత లక్ష బ్యారెళ్లకు చేరే అవకాశం ఉంది. తద్వారా బాకీలు వసూలు కావడంతో పాటు కనకవర్షం కురవడం ప్రారంభం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. శాన్ క్రిస్టోబాల్ ఆయిల్ ఫీల్డ్‌తో పాటు కారబో బో ఆయిల్ ఫీల్డ్‌లోనూ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్‌కు 11 శాతం వాటా ఉంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు చెరో 3.5 శాతం వాటాలున్నాయి. ఈ చమురు క్షేత్రంలో కూడా మెజారిటీ వాటా పీడీవీఎస్ఏదే. ఇక అమెరికా రంగంలోకి దిగాక పీడీవీఎస్ఏను పునర్వ్యవస్థీకరించడమో లేదా మరో అమెరికా చమురు సంస్థకు అప్పగించడమో జరిగే అవకాశం ఉందని విశ్లేషకుల అంచనా.

# ఒలింపిక్స్ 2036 నిర్వహణకు భారత్ సన్నద్ధం

వారణాసి: ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్లో 20కి పైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్లోనే



జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు.

జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘోస్ట్ సిమ్‌లతో సంప్రదింపులు

**ఢిల్లీ పేలుడులో ఉగ్ర కార్యకలాపాలు**

ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ ఉగ్ర కుట్రలో కీలక నిందితులు అయిన వైద్యులు పాకిస్థానీ హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరపడానికి ఘోస్ట్ సిమ్ కార్డులు, ఎన్ క్రిప్టెడ్ మెసేజ్ యాప్‌లను ఉపయోగించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో పాటు ఇతర నిందితులు రెండు మూడు ఫోన్లను వినియోగించినట్లు తెలిపారు. వారి పేర్లతో రిజిస్టర్ అయిన సిమ్లతో పాటు.. నకిలీ ఆధార్ కార్డులను ఉపయోగించి తీసుకున్న వాటిని కూడా ఉపయోగించేవారని అన్నారు. పాకిస్థాన్‌కు చెందిన వారితో మాట్లాడడానికి వీటిని వినియోగించేవారని తెలిపారు. ఫోన్లో సిమ్ లేకపోయినా మెసేజ్లు పంపేందుకు ఎన్క్రిప్టెడ్ యాప్‌లను కూడా ఉపయోగించేవారని చెప్పారు. వీటి ద్వారానే హ్యాండ్లర్ల నుంచి ఐఈడీల తయారీ నేర్చుకునేవారన్నారు.



**ఏమిటీ ఘోస్ట్ సిమ్‌లు?**

అక్రమ కార్యకలాపాల కోసం ఇతరుల వివరాలను ఉపయోగించి మోసపూరితంగా తీసుకునే సిమ్లను ఘోస్ట్ సిమ్‌లు అంటారు. ఇటువంటి నకిలీ సిమ్కార్డులను సైబర్ నేరగాళ్లు, ఉగ్ర హ్యాండ్లర్లు ఉపయోగిస్తుంటారు. ఫోన్లలో సిమ్ లేకుండా ఉపయోగించే ఎన్ క్రిప్టెడ్ యాప్‌లను కూడా ఉగ్ర వాదులు వినియోగిస్తుంటారు. కాగా ఇటువంటి ఉగ్రవాద, సైబర్ నెట్‌వర్క్‌లను నిరోధించడానికి గతేడాది



నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. డివైజ్లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులు పనిచేసేలా చూడాలని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. ఈ నిబంధనల ప్రకారం.. యూజర్ ఏ సిమ్‌తో అకౌంట్ రిజిస్టర్ చేశారో.. అది ఫోన్లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. నేర కార్యకలాపాలకు ఇటువంటి సిమ్‌లను తీసుకుంటారు.

# ఛాలెంజ్ విసిరి..పెద్దన్న చేతికి చిక్కి

వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా సైన్యం రాజధాని కారకాస్‌లో అదుపులోకి తీసుకుని అమెరికాకు తరలించడం యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అమెరికాకు మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తూ నార్కో-టెర్రరిజానికి పాల్పడే వారెవరికైనా ఇదే గతి పడుతుందంటూ క్యూబా, మెక్సికో దేశాలను హెచ్చరించారు. అయితే, ఈ ఘటనకు కొద్ది నెలల మునుపు మదురో అమెరికాకు విసిరిన సవాలు తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్‌గా మారింది. 'దమ్ముంటే రండి.. నేను ఇక్కడే మీకోసం వేచి చూస్తా.. పిరికిపందల్లారా.. ఆలస్యం చేయొద్దు' అంటూ అమెరికాను ఉద్దేశించి మదురో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఆగస్టులో మదురోపై ప్రకటించిన రివార్డును అమెరికా పెంచిన తరుణంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. ఈ వీడియోను తాజాగా నెట్టింట పంచుకున్న శ్వేత సౌధం మదురోను హేళన చేసింది. సైనిక చర్యకు సంబంధించిన వీడియోలను కూడా పంచుకుంది. 'కుదిరినంత కాలం తప్పించుకు న్నాడు.. ఇక ఆట కట్టించాము' అన్న ట్రంప్ కామెంట్స్‌ను కూడా శ్వేత సౌధం వీడియోలో షేర్ చేసింది. దీంతో, ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ ట్రెండవుతోంది. జనాలు ఈ వీడియోపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్ పేరిట రంగంలోకి దిగిన అమెరికా సైన్యం స్థానిక కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి రాజధాని కరాకాస్‌లో మదురో, ఆయన భార్య సీలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకుని అమెరికాకు తరలించింది. స్టీల్ గోడలతో శత్రు దుర్భేద్యమైన గదిలోకి వెళ్లి దాక్కునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉంచారు.

**ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన ట్రంప్**

అమెరికా సైన్యం శనివారం తెల్లవారుజామున ఆపరేషన్ అబ్జల్యూట్ రిజాల్వ్ పేరుతో వెనెజువెలాపై సైనిక చర్యకు దిగింది. బాంబు దాడులతో విరుచుకుపడింది. ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన సతీమణి సిలియాను నిర్బంధంలోకి తీసుకుంది. యుద్ధ నౌక ఐవో జిమాలో మదురోను, ఆయన భార్యను న్యూయార్క్‌కు తరలించింది. కొద్ది సేపటి క్రితమే మదురో న్యూయార్క్‌లోని డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ కేంద్రానికి తరలించారు. చేతులకు సంకెళ్లు వేసి ఉన్న ఫొటోతో పాటు వీడియోలు బయటకు వచ్చాయి. బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌కు మదురోను, సిలియాను హెలికాప్టర్‌లో తీసుకెళ్తున్నట్టు సమాచారం. మాన్‌హట్టన్ ఫెడరల్ కోర్టులో డ్రగ్స్, ఆయుధాల కేసులో అమెరికా చట్టాల ప్రకారం మదురో, సిలియా విచారణను ఎదుర్కోబోతున్నారు. కాగా వెనుజువెలాలో పరిస్థితులు సద్దుమణిగి, స్థిరమైన ప్రభుత్వం ఏర్పడే వరకు ఆ దేశాన్ని అమెరికానే పరిపాలిస్తుందని ట్రంప్ ప్రకటించారు. యుద్ధ నౌకలో ఉన్న మదురో ఫొటోలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విడుదల చేశారు. ఆ ఫొటోలో మదురో కళ్లకు గంతలు ఉన్నాయి. తలపై హెడ్‌ఫోన్ లు ఉన్నాయి. గ్రే ట్రాక్‌సూట్ ధరించి ఉన్నారు. మదురోను అమెరికా సైనికులు నిర్బంధించటం ట్రంప్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.




**- వెనెజువెలా అధ్యక్షుడు మదురో కొంపముంచిన సవాల్**
**- ఇది వరకే ఆయనపై ట్రంప్ రూ.450 కోట్ల రివార్డ్**
**-డ్రగ్స్ ట్రాఫికింగ్‌తో అధికార దుర్వినియోగం ఆరోపణలు**

### మదురో భార్య ఫ్లోరెస్‌పైనా అమెరికా కేసు



వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో భార్య, ఫస్ట్ లేడీ సిలియా ఫ్లోరెస్ (69) దేశంలో అత్యంత ప్రభావవంతమైన మహిళగా పేరొందింది. 1990 చివరి నుంచి మదురోతో రిలేషన్‌షిప్, 2013లో వివాహం చేసుకున్న ఆమె న్యాయవాది నేపథ్యం నుంచి వచ్చారు. హ్యూగో చావెజ్ సోషలిస్ట్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించింది. ఆమె తన రాజకీయ శక్తిని ఉపయోగించి మదురో అధికారాన్ని బలోపేతం చేసింది. ఇలా ఉంటే, అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ 2020లో మదురోపై పెట్టిన ఇండిక్ట్‌మెంట్‌ను నిన్న (2026 జనవరి 3న) అప్‌డేట్ చేసి సిలియాను కూడా డిఫెండెంట్‌గా చేర్చింది.

**సిలియా ఫ్లోరెస్ మీద ఆరోపణలు..**

2007లో డ్రగ్ ట్రాఫికర్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి లక్షల డాలర్ల లంచాలు తీసుకున్నారని, కొకైన్ రవాణాకు సహకరించారని.. ఆమె కుటుంబసభ్యులు (ముఖ్యంగా మునుపటి నెఫ్యూస్) కూడా డ్రగ్ ట్రాఫికింగ్ లో పాల్గొన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. మదురోతో పాటు సిలియా కూడా నార్కో-టెర్రరిజం కుట్ర, కొకైన్ దిగుమతి కుట్ర, మెషిన్‌గన్స్ పొజిషన్ వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వెనెజువెలా నాయకులు 25 ఏళ్లుగా డ్రగ్ ట్రాఫికింగ్‌తో దేశ సంస్థలను దుర్వినియోగం చేశారని, మదురో-సిలియా దంపతులు దీని నుంచి లాభపడ్డారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపిస్తున్నారు.

## అసలు లక్ష్యం చమురేనా?

**వెనెజువెలాలో**
**303 బిలియన్ బ్యారెళ్ల నిల్వలు**



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను ఆయన నివాసం నుంచే అమెరికా సైన్యం శుక్రవారం రాత్రి నిర్బంధించి తీసుకు పోవటంపై ప్రపంచవ్యాప్తంగా మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. మదురో తన దేశంలో డ్రగ్స్ కార్టెల్స్‌ను నడుపుతూ.. అమెరికాలోకి అక్రమంగా మత్తు పదార్థాలు రవాణా చేస్తున్నారని ఆ దేశం ఎప్పటి నుంచో ఆరోపిస్తోంది. అయితే, అసలు కారణం అది కాదని.. వెనెజువెలాలో ఉన్న విస్తారమైన చమురు, గ్యాస్, బంగారం నిల్వలను దక్కించుకొనేందుకే మదురోను గద్దె దింపిందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రపంచంలో అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశాల్లో వెనెజువెలా ఒకటి. ఆ దేశంలో 303 బిలియన్ బ్యారెళ్ల చమురు ఉందని అంచనా. సహజవాయువు కూడా అదే స్థాయిలో ఉంది. బంగారం, ఇతర విలువైన ఖనిజాలకు కూడా వెనెజువెలా కేంద్రంగా ఉంది. అయితే, అంతర్జాతీయ ఆంక్షల కారణంగా వాటిని భారీగా వెలికితీయలేకపోతోంది. వెనెజువెలాపై అమెరికా దాడిని భారత్‌లోని కమ్యూనిస్టు పార్టీలు కూడా ఖండిం చాయి.

## వెనెజువెలా నూతన అధ్యక్షురాలిగా రోడ్రిగ్స్



వెనెజువెలాపై అమెరికా దాడుల నేపథ్యంలో ఆ దేశంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తూ ఆ దేశ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో సహా ఆయన సతీమణి సిలియా ఫ్లోరస్‌లను అమెరికా సైన్యం బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సంక్షోభ పరిస్థితుల్లో.. ప్రభుత్వ పాలన కొనసాగింపు, దేశ సార్వభౌమాధికారాన్ని రక్షంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు న్యాయస్థానం పేర్కొంది.

**ఇదీ డెల్సీ నేపథ్యం..**

వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన 56 ఏళ్ల డెల్సీ రోడ్రిగ్జ్.. నికోలస్ మదురోకు అత్యంత సన్నిహతురాలు. విప్లవ నేత, లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన ఈమె.. 1969లో వెనెజువెలా రాజధాని కాకరాస్‌లో జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన డెల్సీ.. మదురో ప్రభుత్వంలో కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2018 నుంచి ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రోడ్రిగ్జ్.. తన సోదరుడు నేషనల్ అసెంబ్లీ చీఫ్ జార్జ్ రోడ్రిగ్జ్‌తో కలిసి మదురో ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. అలా ఆమె.. ఆ దేశ రాజకీయాల్లోనే కాకుండా ఆర్థిక వ్యవస్థపై కూడా పట్టు సాధించారు. దీంతో ఆమె ఆర్థిక, చమురు శాఖల మంత్రిగానూ సేవలందిస్తున్నారు. అమెరికా ఆంక్షల నడుమ వెనెజువెలా దేశ ప్రయోజనాలను కాపాడేందుకు ఎంతగానో కృషి చేశారు రోడ్రిగ్జ్. ఆ దేశంలోని చమురు కోసం ట్రంప్ సుంకాలు విధించిన వేళ.. ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో కీలకపాత్ర పోషించారామె. ఇక.. రోడ్రిగ్జ్ నియామకం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ప్రకటించినట్టు సమాచారం.

## నైజర్‌లో దుండగుల కాల్పులు: 30 మంది మృతి

నైజర్: నైజీరియాలోని నైజర్ రాష్ట్రంలో సాయుధ దుండగులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం ఉదయం కసువాన్-డాజీ గ్రామంపై విరుచుకుపడి జరిపిన కాల్పుల్లో 30 మందికి పైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. పలువురిని దుండగులు అపహరించుకుపోయారు. కల్లోలిత ఉత్తర ప్రాంతంలో కొనసాగుతున్న హింసాకాండలో భాగంగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం జరిగిన ఈ ఘటనను పోలీసులు ధ్రువీకరించారు. పలువురు జాడ తెలియకుండా పోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. కాగా, దుండగులు గ్రామస్థులపై కాల్పులు జరపడంతో పాటు పలు ఇళ్లకు, స్థానిక మార్కెట్‌కు నిప్పుపెట్టినట్టు నైజర్ పోలీసు ప్రతినిధి ఒకరు చెప్పారు. మృతదేహాల వెలికితీత జరుగుతున్నందున మృతుల సంఖ్య 37కు పెరగవచ్చని గ్రామస్థులు చెబుతున్నారు. అయితే ఈ దాడిలో 40 మందికి పైగా మృతి చెందినట్టు కేథలిక్ చర్చ్ రెవరెండ్ స్టీఫెన్ కబిరత్ తెలిపారు. కిడ్నాప్ అయిన వారిలో పిల్లలూ ఉన్నారని చెప్పారు. దాడికి వారంరోజుల ముందే సాయుధులు అక్కడి నివసిస్తున్న కమ్యూనిటీ ఆచూకీ తెలుసుకుని మరీ దాడులు జరిపినట్టు చెబుతున్నారు. సుమారు మూడు గంటల సేపు



కాల్పులు జరిగాయని, సురక్షతంగా బయ టపడిన వారు సైతం మృతదేహాలను స్వాధీనం చేసుకునేందుకు జంకుతున్నారని స్థానికులు తెలిపారు. మృతదేహాలు ఎక్కడివక్కడే ఉన్నాయి. సరైన భద్రత లేకుండా వాటిని ఎలా స్వాధీనం చేసుకోగలంః అని ఒక గ్రామస్థుడు ఆవేదన వ్యక్తం చేశారు. నైజీరియా గ్యాంగులు తరచూ ఎలాంటి భద్రతకు నోచుకోని గ్రామాలను లక్ష్యంగా చేసుకుంటారు. జనసంచారం లేని విశాలమైన అడవుల్లో ఈ ముఠాలు దాక్కుం టాయని, అదను చూసి దాడులకు తెగబడుతుంటాయని చెబుతున్నారు. పపిరి కమ్యూనిటీ సమీపంలో తాజా దాడులు జరిగాయి. నవంబర్‌లో ఇక్కడి నుంచే 300 మంది స్కూలు పిల్లలు, టీచర్లను దుండగులు కిడ్నాప్ చేశారు.

# టీ 20 వరల్డ్‌కప్‌లో మా వేదికలు మార్చండి

- భారత్‌లో మా దేశం మ్యాచ్‌లు ఆడదు
- ఐసీసీకి లేఖ రాయనున్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు




భారత్-బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు క్రికెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) జట్టు నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రిలీజ్ చేయడం ఈ పరిణామాలకు మరింత ఆజ్యం పోసింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడుల నేపథ్యంలో భారత్‌లో నిరసనలు ఊపందుకున్నాయి. దీంతో ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించాలన్న డిమాండ్లు గట్టిగా వినిపించాయి. చివరకు బీసీసీఐ ఆదేశాలతో కేకేఆర్ అతడిని జట్టు నుంచి విడుదల చేసింది.

అయితే ఇదే అంశం భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాలను మరింత దెబ్బతీసేలా కనిపిస్తోంది. భారత్‌తో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నందున బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆ దేశ క్రికెట్ బోర్డు (బీసీబీ)కి కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌లో బంగ్లాదేశ్ ఆడాల్సిన మ్యాచ్‌ల వేదికలను శ్రీలంకకు తరలించాల్సిందిగా ఐసీసీని కోరాలని సూచించింది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ స్వయంగా వెల్లడించారు. పాకిస్తాన్ తరహాలోనే ఈ నిర్ణయం ఉండాలని అభిప్రాయపడ్డారు. క్రీడా మంత్రిత్వ శాఖకు ఇంఛార్జి సలహాదారుగా, ఈ మొత్తం విషయాన్ని లిఖితపూర్వకంగా ఐసీసీకి వివరించాలని క్రికెట్ కంట్రోల్ బోర్డుని ఆదేశించాను. ఒక బంగ్లాదేశ్ క్రికెటర్ (ముస్తాఫిజుర్ రెహమాన్)తో కాంట్రాక్ట్ పొందినప్పటికీ భారత్లో (ఐపీఎల్) ఆడలేకపోతే.. టీ20 ప్రపంచ కప్ ఆడటానికి బంగ్లాదేశ్ జాతీయ జట్టు భారత్‌కు ప్రయాణించడం సురక్షితంగా ఉండదని బోర్డు స్పష్టం చేయాలి. ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని అధికారికంగా అభ్యర్థించాలని ఆదేశించినట్లు నజ్రుల్ తెలిపారు.గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్ ఆడాల్సిన నాలుగు మ్యాచ్‌లను భారత్‌లోనే షెడ్యూల్ చేశారు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్, 17న వాంఖడేలో నేపాల్‌తో బంగ్లాదేశ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

**ఐపీఎల్ ప్రసారాల నిలిపివేత**

ఇదే కాదు, ఐపీఎల్ ప్రసారాలపై కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాన్ని నిలిపివేయాలని సమాచార, ప్రసార శాఖ సలహాదారుని ఆసిఫ్ నజ్రుల్ సూచించారు. మా క్రికెట్‌ను, మా క్రికెటర్లను, మా దేశాన్ని అవమానిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. మీరు చెప్పినట్లు వినే రోజులు ఎప్పుడో ముగిశాయి' అని నజ్రుల్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, ముస్తాఫిజుర్ ఒప్పందం రద్దు విషయమై బీసీబీలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. 'ముస్తాఫిజుర్ ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేశారన్న విషయంపై బీసీసీఐ నుంచి అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఇప్పటివరకు ఎలాంటి లేఖా రాలేదు. అధికారిక సమాచారం వచ్చిన తర్వాతే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటాం' అని బీసీబీకి చెందిన ఓ అధికారి తెలిపారు.

**వేదికలు మార్చడం కుదరదు: బీసీసీఐ**

అయితే, టోర్నీ ఆరంభానికి నెల రోజుల సమయమే ఉండటంతో వేదికలను మార్చడం అసాధ్యమని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై బీసీసీఐ అధికారులు స్పందిస్తూ.. ఒకరి ఇష్టానుసారం మీరు వేదికలను మార్చలేరు. ప్రయాణపరంగా చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. బంగ్లాదేశ్‌తో ఆడే ఇతర జట్ల గురించి కూడా ఆలోచించండి. వారి విమాన టిక్కెట్లు, హోటళ్లు బుక్ అయ్యాయి. టోర్నీలో లీగ్ దశలో ప్రతిరోజూ మూడు మ్యాచ్‌లు ఉంటాయి. ఇందులో ఒకటి శ్రీలంకలో జరుగుతుంది: బ్రాడ్‌కాస్టింగ్ విషయంలోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. మ్యాచ్‌ల తరలింపు అనేది అనుకున్నంత సులువైన విషయం కాదని తెలిపాయి.

# ఇంగ్లాండ్ జోరుకు వరుణుడి బ్రేక్

- యాషెస్ సిరీస్ ఐదో టెస్ట్
- 45 ఓవర్లు మాత్రమే సాగిన ఆట
- ఇంగ్లాండ్ 211/3, క్రీజులో జో రూట్ (72), హ్యారీ బ్రూక్ (78)



యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ మధ్య సిడ్నీ వేదికగా ఆదివారం మొదలైన ఐదో టెస్టు మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. తొలి రోజు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్.. ఆసీస్‌ను బౌలింగ్‌కు ఆహ్వానించింది. జాక్ క్రాలీ(16), బెన్ డకెట్(27), జాకబ్ బెతెల్(10) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో 57/3తో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. ఈ దశలో జో రూట్(72 నాటౌట్), హ్యారీ బ్రూక్(78 నాటౌట్) అర్ధ శతకాలతో జట్టును ఆదుకున్నారు. ఈ క్రమంలో జోరు మీదున్న ఇంగ్లండ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. 45 ఓవర్ల తర్వాత వర్షం పడటంతో మ్యాచ్ సాగలేదు. చాలా సేపు వేచి చూసినా వరుణుడు కనికరించకపోవడంతో తొలి రోజు ఆట ముగిసినట్లు అంపైర్లు ప్రకటించారు. ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 3 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేసింది. బ్రూక్, రూట్ నాటౌట్‌గా క్రీజులో ఉన్నారు.

**స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండానే..**

ఈ మ్యాచులో ఆతిథ్య ఆసీస్ ఓ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీంతో ఏకంగా 138 ఏళ్ల ఓ అరుదైన రికార్డుకు బ్రేక్ పడింది. సాధారణంగా సిడ్నీ పిచ్ స్పిన్నర్లకు ఎక్కువగా అనుకూలిస్తుంది. కానీ ఈ మ్యాచ్‌లో ఆసీస్ జట్టు ఎలాంటి స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగింది. 1888 తర్వాత అంటే ఆస్ట్రేలియా జట్టు స్పిన్ బౌలర్ లేకుండా ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్ ఆడటం ఇదే మొదటిసారి. సిడ్నీ లాంటి పిచ్‌లో స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగాలనే స్మిత్ నిర్ణయం సాహసోపేతమైనదే. మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా స్పిన్నర్ టాడ్ మర్ఫీని తమ 12 మంది సభ్యుల జాబితాలో చేర్చినప్పటికీ, మ్యాచ్ రోజున కెప్టెన్ అతన్ని చివరి ఎలెవెన్‌లో చేర్చలేదు.

**బ్యూ వెబ్‌స్టర్ జట్టులో చోటు..**

ఇంగ్లాండ్‌తో జరిగిన సిడ్నీ టెస్ట్ కోసం ఆస్ట్రేలియా స్పిన్ ఆప్షన్‌కు బదులుగా మీడియం-పేస్ ఆల్ రౌండర్‌ను ఎంచుకుంది. చివరి టెస్ట్ కోసం బ్యూ వెబ్‌స్టర్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు. వెబ్‌స్టర్ కుడిచేతి వాటం మీడియం-పేసర్, బ్యాటింగ్ ఆల్ రౌండర్. సిడ్నీ పిచ్‌ను దృష్టిలో ఉంచుకుని స్మిత్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. సిడ్నీ టెస్ట్ కోసం క్యూరేటర్ పిచ్‌పై తేలికపాటి గడ్డి కవర్‌ను వదిలివేశాడు. తద్వారా స్పిన్నర్లు అక్కడ అంత ప్రభావవంతంగా ఉండరని స్మిత్ భావించాడు.

ఇదిలా ఉండగా.. ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో మూడు గెలిచి ఆస్ట్రేలియా ఇప్పటికే సిరీస్‌ను దక్కించుకున్న విషయం తెలిసిందే. నాలుగో టెస్టులో ఇంగ్లండ్ 4వికెట్ల తేడాతో గెలిచి క్లీన్ స్వీప్ నుంచి తప్పించుకుంది. ఈ ఐదో టెస్టులో కూడా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని చూస్తోంది.

## టీ 20 వరల్డ్‌కప్ బంగ్లా జట్టులో ముస్తాఫిజుర్‌కు చోటు



టీ20 ప్రపంచ కప్-2026 కోసం బంగ్లాదేశ్ జట్టును ప్రకటించింది. లిటన్ దాస్ కెప్టెన్‌గా 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్తల వల్ల ఐపీఎల్ 2026 కాంట్రాక్టును కోల్పోయిన ముస్తాఫిజుర్ రెహమనకు ప్రపంచ కప్ జట్టులో చోటు కల్పించారు. ముస్తాఫిజుర్, తస్కిన్ అహ్మద్ పేస్ విభాగం బాధ్యతలు మోయనున్నారు. మెహదీ హసన్, రిషాద్ హొస్సేన్‌ను ప్రధాన స్పిన్నర్లుగా తీసుకున్నారు.బ్యాటింగ్‌లో లిటన్ దాస్, తంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఎమోన్‌పై బంగ్లా ఎక్కువగా ఆధారపడనుంది.ఈ ప్రపంచకప్‌నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వన్నాయి. 2026 టీ20 ప్రపంచ కప్ నకు బంగ్లాదేశ్ జట్టు: లిట్టన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్,పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్,షమీమ్ హొస్సేన్,క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షాక్ మెహదీ హసన్, రిషద్ హొస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్, తాంజిమ్ హసన్ సాకిబ్, తస్కిన్ అహ్మద్, షైఫ్ ఉద్దీన్, షోరిఫుల్ ఇస్లాం.

## కోహ్లి సరసన వార్నర్

ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ డేవిడ్ వార్నర్ మరోసారి తన బ్యాటింగ్ సత్తా చూపించాడు. బిగ్‌బాష్ లీగ్ 2025-26 సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున హోబార్ట్ హరికేన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వార్నర్ అద్భుత శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో టీ20 క్రికెట్‌లో విరాట్ కోహ్లీ సరసన ఓ అరుదైన జాబితాలోకి చేరాడు. సిడ్నీ షో గ్రౌండ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సిడ్నీ థండర్‌కు వార్నర్ శుభారంభం అందించాడు. ఇన్నింగ్స్ ఓపెనర్‌గా వచ్చిన అతడు 65 బంతుల్లో 130 పరుగులు చేసి మెరిపించాడు. అతడి ఇన్నింగ్స్‌తో థండర్ జట్టు 20 ఓవర్లలో 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇది వార్నర్ కెరీర్‌లో 9వ టీ20 సెంచరీ. దీంతో టీ20ల్లో 9 శతకాలు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ, రీలీ రుసోతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్, బాబర్ ఆజమ్‌లు మాత్రమే వార్నర్ కంటే ముందున్నారు. అయితే వార్నర్ వీరోచిత ఇన్నింగ్స్ వృథా అయింది. హోబార్ట్ హరికేన్స్ బ్యాటర్లు సత్తా చాటడంతో థండర్‌కు పరాజయం తప్పలేదు. లక్ష్య ఛేదనలో టిమ్ వార్డ్ 90 పరుగులతో అదరగొట్టగా,మిచెల్ ఓవెన్ 18బంతుల్లో 45 పరుగులు చేసి మ్యాచ్‌ను హోబార్ట్ వైపు తిప్పాడు. చివరకు హరికేన్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# ఇంకా భారత్ చేతికి రాని ఆసియా కప్ ట్రోఫీ



గతేడాది సెప్టెంబర్‌లో ఆసియా కప్‌ను గెలిచినప్పటికీ.. కప్పు మాత్రం ఇంకా భారత్‌కు చేరలేదు. 2025 సెప్టెంబర్ 28న ఆసియా కప్ ఫైనల్ లో పాకిస్తాన్‌ను ఓడించి భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే,ఈ విజయం సాధించి దాదాపు నాలుగు నెలలు గడిచినా టీమిండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు. సాధారణంగా టోర్నమెంట్ గెలిచిన వెంటనే విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. కానీ పీసీబీ అధ్యక్షుడు, ఏసీసీ ఛైర్మన్ మొహిసిన్ నక్వీ ఇప్పటివరకు ఆ ట్రోఫీని భారత్‌కు ఇవ్వలేదు. అయితే తాజాగా ఆసియా కప్ 2025 ట్రోఫీపై నక్వీ కీలక కామెంట్స్ చేశారు. ఇటీవల కరాచీలో జరిగిన ఒక ఇంటర్వ్యూలో నక్వీని ఈ ట్రోఫీ గురించి మీడియా అడిగింది. ఆయన సమాధానం ఇస్తూ.. ట్రోఫీ ఎక్కడ ఉన్నా సురక్షితంగానే ఉందని బదులిచ్చాడు. దీనిని బట్టి భారత్‌కు ఇంకా ట్రోఫీ ఇవ్వలేదని పరోక్షంగా చెప్పారని క్రీడా నిపుణులు భావిస్తున్నారు. అయితే పలు అంతర్జాతీయ నివేదికల ప్రకారం,ఈ ట్రోఫీ..దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ కాంప్లెక్స్‌లో ఉన్న ఏసీసీ కార్యాలయంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉందని సమాచారం. కేవలం అనుమతి ఉన్న అధికారులు మాత్రమే అక్కడికి వెళ్లగలరు. ఈ వివాదం ముగిసే వరకు ఆ ట్రోఫీని భద్రతా సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. మరోవైపు బీసీసీఐ,నక్వీ మధ్య ఈ వివాదం ఇంకా సద్దుమణగలేదు. నక్వీ స్వయంగా తన చేతులతోనే టీమిండియాకు ట్రోఫీ ఇవ్వాలని పట్టుబడుతుండగా, అతని చేతుల మీదుగా తీసుకోవడానికి భారత్ సిద్ధంగా లేదు. ఐసీసీ కూడా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. మరి భారత్‌కు దక్కాల్సిన ట్రోఫీ ఎప్పుడు అందుతుందా అని అందరిలో ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.




## కామెడీ, యాక్షన్ హంగులతో..

## అలరిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' ట్రైలర్

మెగాస్టార్ చిరంజీవి, నయనతార జంటగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటితో కలిసి సుస్మిత కొణిదెల ఈ సినిమాను నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న సమయంలో ప్రమోషన్స్ వేగాన్ని పెంచిన మేకర్స్ తాజాగా ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టచ్ తో పాటు, చిరు అభిమానులు మెచ్చేలా యాక్షన్ హంగులను సినిమాకు జోడించినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. అనిల్ రావిపూడి కామెడీ మార్క్ ట్రైలర్‌లో కనిపిస్తుంది. ఎలాంటి క్రిమినల్‌ని అయినా చితక్కొట్టేసే శంకర వరప్రసాద్.. ఒక సెక్యూరిటీ ఏజెన్సీని నడిపిస్తూ ఉంటాడు. అతనికి శశిరేఖతో పెళ్లి అవుతుంది.. విభేదాల వల్ల వారు విడిపోతారు. ఇక కొన్ని అనుకోని కారణాల వలన ఈ మాజీ జంట కలవాల్సిన పరిస్థితి వస్తుంది. వారిద్దరి మధ్య జరిగే అల్లరినే ఈ సినిమా అని తెలుస్తోంది. అయితే వీరిద్దరూ విడిపోవడానికి కారణం ఎవరు? భార్య దగ్గరకు శంకర వరప్రసాద్ మళ్లీ ఎందుకు వచ్చాడు అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. కామెడీ పండించడంలో చిరుకు తిరుగులేదనే విషయం తెలిసిందే. దీన్ని అనిల్ తన స్టైల్‌లో ఎలా తెరకెక్కించాడో చూడాలి. నయన్‌కు ఇలాంటి పాత్రలు కొట్టిన పిండి. చిరు కూడా తన స్వాగ్ తో అదరగొట్టేశాడు. భీమ్స్ మ్యూజిక్ నెక్స్ట్ లెవెల్. భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ఇప్పటికే అలరిస్తున్నాయి.. ఇక సినిమా చివర్లో వెంకటేష్ ఎంట్రీ హైలైట్.

## సినిమా చూసి సంతోషంగా బయటకు వస్తారు..



'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాకు వచ్చే ప్రతి అభిమాని ఎంతో సంతోషంగా థియేటర్ నుంచి బయటకు వస్తాడని చిత్ర దర్శకుడు ధీమాగా చెప్పారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నయనతార కథానాయిక. వెంకటేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. తిరుపతి అంటే తనకు సెంటిమెంట్ అన్నారు. ఏ సినిమా మొదలుపెట్టినా, రిలీజ్ అవుతున్నా ఇక్కడకు వస్తా. వేంకటేశ్వస్వామి దయవల్ల కెరీర్ బాగుంది. అలాంటి తిరుపతిలో చిరంజీవి సినిమా ట్రైలర్ విడుదల చేశాం. ఒక సగటు అభిమానిగా ఆయనలో నాకు ఏం నచ్చుతాయో.. అలాంటి అంశాలతోనే కథను సిద్ధం చేశా. ఇది కేవలం రెండున్నర నిమిషాల ట్రైలర్ మాత్రమే. థియేటర్లో రెండున్నర గంటలకుపైగా సినిమా ఉంటుంది. ప్రేక్షకులందరూ టైమ్ మెషీన్‌లో ఒక రౌండ్ వేసి వింటేజ్ చిరంజీవిని చూసి వస్తారు. ఆయన ఎనర్జీ, టైమింగ్ బాగా నచ్చుతుంది. ఆ దృష్టితోనే శంకర వరప్రసాద్ పాత్ర రాసుకున్నా. నేను రాసిందానికంటే చిరంజీవి తన నటన, స్వాగ్‌తో ఆ వినోదాన్ని రెట్టింపు చేశారు. ఆయన కామెడీ చేస్తే ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. మీసాల పిల్ల..పాట యూట్యూబ్లో దూసుకుపోతోంది. మంచి ట్యూన్స్ ఇచ్చిన భీమ్స్ సిసీరిలియోకు థ్యాంక్స్. సంక్రాంతి వస్తున్నాం.. నా కెరీర్లో స్పెషల్ ఫిల్మ్. అది గత పండగకు వచ్చింది. ఎంతో బాగా ఆదరించారు. ఇది నాలుగో సంక్రాంతి. నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు వెంకటేష్‌కు స్పెషల్ థ్యాంక్స్ చెప్పాలి.. మన జనరేషన్లో చిరు, వెంకీలు ఇద్దరినీ ఒకే ఫ్రేమ్లో చూడాలనుకున్నాం. ఇలా కుదిరింది. నయనతారకి కూడా స్పెషల్ థ్యాంక్స్ చెప్పాలి. ఎందుకంటే షూటింగ్‌లకు సమ్మె దెబ్బ తగిలినా ఆమె సహకరించడం వల్లే సమయానికి సినిమా పూర్తయింది. పైగా నా కోసం ఆమె ప్రమోషన్స్ కూడా చేశారు. జనవరి 12న ఈ సంక్రాంతికి మళ్లీ థియేటర్లకు రండి. అక్కడ నవ్వుకుందాం.. అన్నారు. అని అన్నారు.

## మూడు సినిమాలతో బిజీగా సాయి శ్రీనివాస్



యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం మూడు సినిమాలతో బిజీగా ఉన్నాడు. గత కొద్దీ కాలంగా మంచి హిట్ కోసం సాయి శ్రీనివాస్ ఎదురుచూస్తున్న విషయం తెల్సిందే. గతేడాది భైరవం సినిమాతో వచ్చాడు. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. కిష్కిందకాండ ఫరవాలేదనపించింది. ఇక ఈ ఏడాది ఒకటి కాదు.. రెండు కాదు మూడు సినిమాలతో వస్తున్నాడు. ప్రస్తుతం బెల్లంకొండ నటిస్తున్న మూడు చిత్రాలు.. టైసన్ నాయుడు, రామం, హైందవ. ఈ మూడు సినిమాలు షూటింగ్ ని జరుపుకుంటున్నాయి. టైసన్ నాయుడు చిత్రాన్ని రెండేళ్ల క్రితమే శ్రీనివాస్ ప్రకటించాడు. సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మధ్యలో ఈ సినిమా గురించి చప్పుడు లేకపోవటంతో ఆగి పోయిందేమో అనుకున్నారు.కానీ, ఎట్ట కేలకు ఈఏడాదిలో టైసన్ నాయుడుకు మోక్షం దొరకనున్నట్లు తెలుస్తోంది. ఇక టైసన్ నాయుడు కాకుండా శ్రీనివాస్ నుంచి వస్తున్న మరో చిత్రం హైందవ. లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నాడు. ఈ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

ఈ రెండు సినిమాలతో పాటు ఈ ఏడాది బెల్లంకొండ హీరో మరో కొత్త సినిమాను ప్రకటించాడు... అదే రామం. అకీరా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వేణు దోనేపూడి నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటుంది. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. మరి ఈ మూడు సినిమాలతో సాయి శ్రీనివాస్ విజయాలను అందుకుంటాడా.. లేదా అనేది చూడాలి.

## గ్యాంగ్ స్టర్ డ్రామాగా 'రిమ్ జిమ్'



మూడున్నర దశాబ్దాల క్రితం ఆంధ్రప్రదేశ్ లో చోటు చేసుకున్న కొన్ని సంఘటనల ఆధారాంగా రూపుదిద్దుకుంటున్న సినిమా 'రిమ్ జిమ్'. తేస్లీ దమ్.. అనేది ట్యాగ్ లైన్. హేమ సుందర్ దర్శకత్వంలో ఈ సినిమాను సచేతన్‌రెడ్డి, డా.మానస, శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు. స్నేహం, ప్రేమ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు హేమ సుమందర్ మాట్లాడుతూ..సినిమా అవుట్ పుట్ బాగా వచ్చింది. అందరికీ ఈ సినిమా నచ్చుతుందనే నమ్మకం ఉంది. అతి త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. అజయ్ వేద్, ప్రజన హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కీలక పాత్రను పోషించడంతో పాటు ఇందులోని రెండు పాటలను పాడారు. ఇతర ప్రధాన పాత్రలలో బిత్తిరి సత్తి, రాజ్ తిరందాస్ కనిపించబోతున్నారు. రిమ్ జిమ్ మూవీకి కొక్కిలగడ్డ ఇఫ్రాయిం సంగీతం అందిస్తున్నారు. రియలిస్టిక్ టోన్ తో, భావోద్వేగల మేళవింపుగా గ్యాంగ్ స్టర్ డ్రామా దీనిని రూపొందించారు.

## 9 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అఖండ-2: తాండవం

అగ్రనటుడు బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన పాంటసీ యాక్షన్ థ్రిల్లర్ అఖండ2: తాండవం. డిసెంబరులో విడుదలైన ఈ మూవీ బాలకృష్ణ అభిమానులను విశేషంగా అలరించింది. అఘోరగా బాలకృష్ణ నటన, బోయపాటి టేకింగ్, సనాతన ధర్మం ప్రాముఖ్యతను తెలియజేస్తూ తీర్చిదిద్దిన సన్నివేశాలు అలరించాయి. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. సంక్రాంతి కానుకగా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో జనవరి 9వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెటిఫ్లెక్స్ పోస్ట్ పెట్టింది. ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్రా తదితరులు నటించారు.

టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది.



శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుట్ర పన్నుతారు. ప్రధాని పీఠంపై కన్నేసిన ప్రతిపక్ష నేత అజిత్ ఠాకూర్... చైనా జనరల్ జంగ్లీ తో చేతులు కలుపుతాడు. ఈ దేశాన్ని నాశనం చేయాలంటే ప్రజలలో ఉన్న దైవభక్తిని తొలగించాలని, దేవుడు సైతం తమను కాపాడలేడనే భావనకు వారిని లోను చేయాలని కుట్రదారులు ప్రయత్నిస్తారు. అందుకు మహా కుంభమేళను వేదికగా వాడుకుంటాడు. పవిత్ర గంగాజలాన్ని కలుషితం చేసి తద్వారా ప్రజలు వైరస్ బారిన పడేలా పన్నాగం పన్నుతాడు కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షంచేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారనేది చిత్ర కథ.